VISALAANDHRA Phone 6376

దయం

Regd. No. H. 203

విశాలాంధ్ర

నంపుటి 17. సంచిక 199] విజయవాడ 30—10—1967 సోమవారం [4 పేజీలు 12 పై.

"విశాలాంధ్ర" చందా వివరాలు

స్పెషల్ కన్సెషనురేటు అక్టోబరు నెలలో మాత్రమే

	ఏజెంటు ద్వారా		పోస్టు ద్వారా
సంవత్సరానికి	రు. 40-00	...	రు. 45-00
6 నెలలకు	రు. 21-00	...	రు. 23-00
3 నెలలకు	రు. 11-00	...	రు. 12-00

బెంగాల్ పి. సి. సి ని పునరుద్ధరించమని శ్రీ పి. సి సేన్ సూచన

జబల్‌పూర్, అక్టోబరు 29

బెంగాల్ కాంగ్రెస్ అడ్‌హాక్ కమిటీనుండి రాజీనామా చేసిన శ్రీ పి. సి. సేన్, తిరిగి పి. సి. సి ని పునరుద్ధరించి వలసిందిగా కామరాజ్‌ను కోరాడు. అతుల్యఘోష్‌తో సంప్రదించిన మీదట శ్రీ సేన్ తన రాజీనామాను యిచ్చారని తాజావార్త.

ఉస్మానియా విద్యార్థుల ట్యూషన్ పరీక్షఫీజుల హెచ్చింపు

ఆర్థిక కమిటీ సిఫారసులకు యూనివర్సిటీ సెనేట్ ఆమోదం

హైదరాబాద్, అక్టోబరు 28

అన్ని పరీక్షలకు ఫీజు 10 శాతం, ట్యూషను ఫీజు 20 శాతం పెంచాలన్న ఆర్థిక వ్యవహారాల కమిటీ సిఫార్సులను ఉస్మానియా యూనివర్సిటీ సెనేట్ నేడు ఆమోదించింది

10 శాతం పరీక్ష ఫీజు పెంచినందువల్ల సుమారు 2.50 లక్షల ఆదాయం వస్తుందని అందరూ ఈ విశ్వవిద్యాలయ ఆర్థికపరిస్థితులను మెరుగుపరచడానికి మార్గాలు అన్వేషించవలసిందిగా గత జూన్‌లో యూనివర్సిటీ సిండికేట్ ఆ కమిటీని యేర్పాటుచేసింది

ఫైన్స్ విభాగం డిన్ శ్రీ యస్. వి. లక్ష్మీరావు అధ్యక్షుడుగా ఉన్న ఆ కమిటీకి రాయలసీమ, మిగిలినచోట్ల ఫీజులూడా పెంచాలన్న సిఫార్సును గూడా సెనేట్ ఆమోదించింది ఇందువల్ల మరి లక్ష ఆదాయం వస్తుంది.

పాడుపుచేయడానికి వీలుగా, భారీగా పరిపున్న ఉపాధ్యాయుల వసతులను అలాగే వుండాలనీ, నాందేడ్‌నుండి యూనివర్సిటీ ఆవరణ వరకు ఆర్. టి. సి. బస్సులు నడపడానికి వీలుగా నాలుగు యిస్తున్న 30 వేల రూపాయల సబ్సిడీని ఉపసంహరించాలని యీ కమిటీ సూచించింది.

గౌరీదామన్ స్థానే మరొక మంత్రి?

మార్క్సిస్టుపార్టీ కేంద్ర కమిటీ పరిశీలన

కాలికట్, అక్టోబరు 27

కేరళ మంత్రివర్గంలో ఆహార మంత్రిగా వుండిన శ్రీమతి గౌరీ దామన్‌స్థానే మరొకరిని నియమించే విషయమై మార్క్సిస్టు పార్టీ కేంద్రకమిటీ పరిశీలించుతుందా? లేక విలేకరులు అడిగిన ప్రశ్నకు ప్రధాన కార్యదర్శి శ్రీ సుందరయ్య ఆచూచిగాని, కాదుగాని సమాధానం చెప్పటానికి తిరస్కరించారు.

కేరళ మంత్రివర్గం నుండి కమ్యూనిస్టులను తొలగించే విషయమై కూడా ఆలోచించుతారా? అన్న ప్రశ్నకు కూడా సుందరయ్య సమాధానం చెప్పటానికి తిరస్కరించారు.

ఆచూచిగాని, కాదనిగాని సమాధానం చెప్పక పోవటాన్ని బట్టి ఈ రెండు అంశాలు కేంద్ర కార్యవర్గం ముందున్నాయని అనుకోవలసి వస్తుంది. ఒక విలేకరి అన్నాడు.

శ్రీమతి గౌరి పని మీద సంతృప్తికరంగా వుందా? అన్న ప్రశ్నకు ఏ మంత్రి పని సంతృప్తికరంగా లేదని సుందరయ్య జవాబు యిచ్చారు.

నవంబరు 1 నుండి ఎ. ఐ. ఆర్. లో వాణిజ్య ప్రసారాలు

న్యూఢిల్లీ, అక్టోబరు 29

నవంబరు 1 నుండి ఆలిండియా రేడియోలో వాణిజ్య ప్రసారాలు ప్రారంభం అవుతాయి

వివిధభారతి కేంద్రం నుండి ఈ వాణిజ్య ప్రసారాలు జరుగుతాయి.

నవంబరు 1 వ తేదీన ఈకార్యక్రమానికి మహారాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేస్తారు. గవర్నర్ దివిషన్ ఈ సందర్భంలో జరిగే సభకు అధ్యక్షత వహిస్తారు.

యుద్ధోన్మాది జాన్సన్‌కు అమెరికాలోనే చుక్కెదురు!

—శంకర్స్ వీక్లీ సౌజన్యంతో.

శ్రామిక రాజ్య సాధనకు మార్గదర్శి రష్యా విప్లవం

అన్నాదొరై అభిభాషణ

మద్రాసు, అక్టోబరు 28

సాధారణ శ్రామికులు తమ స్వంత పాలనకు ప్రభుత్వాన్ని స్థాపించుకోగలరన్న సత్యాన్ని రష్యా తన విప్లవంద్వారా రుజువు చేసిందని మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ అన్నాదురై నేడిక్కడ అన్నారు.

ఇండో-సోవియట్ సాంస్కృతికసంస్థ తమిళనాడ్ ద్వితీయ వార్షికోత్సవానికి ఆయన నేడు ప్రారంభోత్సవం చేస్తూ భారత-సోవియట్ మైత్రి దిన దిన ప్రవర్ధమానమై అంతర్జాతీయ శాంతిని, అభివృద్ధిని పెంచి పోషించగలదని ఆశిస్తున్నానని అన్నారు.

భారత దేశానికి సోవియట్ సహాయం చేయడమేగాక మన దేశ ప్రజలలో ఆత్మవిశ్వాసాన్ని కలిగించిందని అన్నారు.

మార్క్సిస్టు పార్టీనుండి కేంద్రకమిటీ సభ్యుని బహిష్కరణ : మరో యు. పి. రాష్ట్ర నాయకుని కూడా

కాలికట్, అక్టోబరు 29

పార్టీ వ్యతిరేక చర్యలు జరుపుతున్నాడనే ఆరోపణతో, ఉత్తర ప్రదేశ్‌కు చెందిన, మార్క్సిస్టుపార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు, శ్రీ శివ కుమార్ మిశ్రాను పార్టీనుంచి బహిష్కరించామని, ప్రధాన కార్యదర్శి శ్రీ సుందరయ్య నేడు ప్రకటించారు

శ్రీ మిశ్రా, మరికొందరు ఉత్తరప్రదేశ్ నాయకులు పార్టీకి రాజీనామా యిచ్చారని, బెంగాల్ ఉద్యమవాద నాయకుడు అహమ్మద్ షేన్ గుప్తా మొన్న కలకత్తాలో ప్రకటించారు.

ఉత్తరప్రదేశ్ రాష్ట్రకమిటీ సభ్యుడు శ్రీ నారాయణ్ తైపరికి కూడా పార్టీనుంచి బహిష్కరించారు ఆ రాష్ట్రకమిటీ చేసిన నిర్ణయాన్ని కేంద్రకమిటీ ఆమోదించింది.

కేంద్ర, రాష్ట్రకమిటీల ఆదేశాలను శ్రీ మిశ్రా శ్రీ త్రివేదీలు నిరంతరం ఉల్లంఘిస్తూ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు జరుపుతున్నారని శ్రీ సుందరయ్య అన్నారు.

మిశ్రా అతివాదు, దుందుడుకు విధానాల వల్ల మోసానికి గురయిన పార్టీ కార్యకర్తలు తిరిగి పార్టీ ఎరియాలోకి తిరిగివచ్చేటట్లు చర్యలు చేయవలసిందిగా కేంద్ర కమిటీ పొలిట్‌బ్యూరోను కోరినని అన్నారు.

మిగతా సభ్యులు మిశ్రా అడుగుజాడల్లోనే పోతే వారిమీద కూడా క్రమశిక్షణాచర్యలు తీసుకుంటామని అన్నారు

విశాఖ-తూ.గో వారి ఏజెన్సీలో కాఫీ తోటుల అవశ్యకత

రాష్ట్ర మంత్రి వివరణ

రాజమండ్రి, అక్టోబరు 28

విదేశాలకు ఎగుమతి చేయడానికి వీలైన వాణిజ్య పంటలు - కాఫీ కోకో, రబ్బరు వగైరా తోటలను ఇతోధికంగా పెంచేటట్లు ప్రోత్సహించటమే విశాఖ, తూర్పుగోదావరి ఏజెన్సీ ప్రాంతాలలో తన పర్యటన లక్ష్యమని రాష్ట్ర ఎక్సైజు మంత్రి శ్రీ కె. వి. నారాయణరెడ్డి నేడిక్కడ పత్రికల వారికి చెప్పారు.

1961 లో విశాఖ, తూర్పు గోదావరి జిల్లాలలోని 6 కేంద్రాలలో ప్రయోగశీత్యా ప్రభుత్వం కాఫీ తోటలు వేసిందని, మరేడుమల్లి వద్ద 181 ఎకరాలలో ఈ ఏడాది 14 టన్నులు, విడుదు 18 టన్నులు పండిందని అన్నారు. ఒకొక్క టన్ను ధరను 500 నుండి 600 రూపాయలు వుంటుందని చెప్పారు.

మిరపలేడువద్ద కాఫీ పరిశోధన కేంద్రాన్ని స్థాపించటానికి రాష్ట్రప్రభుత్వం 40 ఎకరాలు కేటాయించిందని అయితే దురదృష్టవశాత్తు కాఫీకొండ నుంచి సహకారం రావటంలేదని అన్నారు.

కలకత్తాలో కార్మికులపై లాఠీ బార్జి

లాకౌట్ ప్రకటించిన యజమానులకు సిద్ధత

కలకత్తా, అక్టోబరు 28

కలకత్తా ఉత్తర శివారులోని ఎడ్వార్ మిల్లు వద్ద పోలీసులకు - కార్మికులకు జరిగిన ఘర్షణలో కొందరు పోలీసులతో సహా 60 మంది గాయపడ్డారు.

ఈనెల మొదటివారం ఈ ఫ్యాక్టరీలో లాకౌట్ అమలు జరుగుతోంది.

ఈ ఫ్యాక్టరీలో ఉత్పత్తి అయిన వస్తువులను పోలీసుల సహాయంతో మార్కెట్‌కు తరలించుతుండగా ఈ ఘర్షణ జరిగింది.

ఉత్పత్తులను ఫ్యాక్టరీనుండి తరలించటానికి వీలులేదని, కార్మికులు అడ్డుపడటంతో పోలీసులు లాఠీలు ప్రయోగించారు. ఉద్రిక్తులయిన కార్మికులు పోలీసులతో కలబడటంతో ఘర్షణ జరిగి మిర్చణలో ఎలుపుకు గాయపడ్డారు. కార్మికులు రాళ్లు విసిరారనీ, బ్రావకంబిల్చులు విసిరారనీ అధికారులు కథనం.

పోలీసులు దాష్టీకాలకు ప్రయోగించారు. గాయపడినవారిలో కొందరిని హాస్పిటల్‌కు తరలించారు. 52 మందిని అరెస్టు చేశారు.

డి. పి. మిశ్రా రాజీనామాసమర్పణ

మధ్యప్రదేశ్ కాంగ్రెస్ శాసనసభ పార్టీ నాయకత్వానికి

జబల్‌పూర్, అక్టోబరు 28

మధ్యప్రదేశ్ శాసనసభ కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి మాజీ ముఖ్యమంత్రి శ్రీ డి. పి. మిశ్రా నేడు రాజీనామా సమర్పించారు.

శ్రీ మిశ్రా తన రాజీనామాను కాంగ్రెస్ శాసనసభాపార్టీ కార్యదర్శికి అందజేశారు. మిశ్రా శాసనసభ నాయకత్వం ఎవరికి కొనసాగిస్తారు.

పార్టీకి అన్నివిధాలా చేతనయిన సహకారం ఎందుకూ ఇస్తానని మిశ్రా అన్నారు.

విశాలాంధ్ర మహోత్సవం

ఒంగోలులో 34 చందాల పెంపుదల

ఒంగోలు అక్టోబరు 29

విశాలాంధ్ర మహోత్సవ సందర్భంగా గుంటూరుజిల్లా, ఒంగోలు తాలూకా కమ్యూనిస్టు సమితి ఎట్టణ కమ్యూనిస్టు సమితి కలసి నేడు ఒకేరోజులో 34 చందాలను పెంచారు.

వీటిలో సంవత్సరం చందాలు 10 అర్ధ సంవత్సరం చందాలు 8, 3 మాసాల చందాలు 4, నెలవారి చందాలు 12 వున్నవి

చెత్తబుట్టపాలవుతున్న ఎ.ఐ.సి.సి. తీర్మానాలు

వ్యవసాయ ఉత్పత్తి విషయమై తీర్మానం ప్రతిపాదిస్తూ శ్రీ వి. పి. నాయక్ ప్రసంగం

జబల్‌పూర్, అక్టోబరు 29

దేశ శాంతికి, సౌభాగ్యానికి వ్యవసాయం కీలకమయినదని, ఈరోజు మధ్యాహ్నం ఎ. ఐ. సి. సి. సమావేశంలో వ్యవసాయ ఉత్పత్తి-తీర్మానం ప్రతిపాదిస్తూ మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి నాయక్ ప్రకటించారు.

దేశంలో వ్యవసాయాభివృద్ధికి తీసుకోవలసిన చర్యలగురించి శ్రీ నాయక్ 40నిముషాలు వివరించారు.

ప్రతి సారీ ఎ. ఐ. సి. సి వ్యవసాయం విషయమై తీర్మానాలు చేయడమేగాని, అవి చెత్తబుట్టలో చేరుతున్నవని అన్నారు. 1966 లో బొంబాయిలో జరిగిన ఎ. ఐ. సి. సి. లో తానొక తీర్మానం ప్రతిపాదించానని చెప్పారు.

ఆ తర్వాత దేశం అతిక్లిష్ట ఆహారపరిస్థితికి గురయిన సంగతిని ప్రస్తావించారు.

మొదటి పంచవర్ష ప్రణాళికాంతానికి దేశంలోవున్న వ్యవసాయ ఉత్పత్తికంటే రెండో ప్రణాళికాంతానికి తగ్గినని అన్నారు.

మందుగుండు పేలి ఆర్. టి. సి. బస్సు దగ్ధం

హనుమాన్ జంక్షన్-ఏలూరు మధ్య దుర్ఘటన

హనుమాన్ జంక్షన్, అక్టోబరు 21

మందుగుండు సామాను పేలి హనుమాన్ జంక్షన్ సమీపంలో ఆర్. టి. సి. బస్ ఒకటి నిన్న దగ్ధం అయింది

ఈ దుర్ఘటన జంక్షన్ ఏలూరు మధ్య బొమ్మూరుపేట వద్ద జరిగింది. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో సుమారు 20 మంది ప్రయాణీకులున్నట్లు తెలుస్తోంది.

ఒక ప్రయాణీకుడు మందుగుండు సామాగ్రి కొని వెనుక సీట్లక్రింద పందిరి కట్టి దాచారని, బస్సు ప్రయాణం చేస్తుండగా కుదుపుకు అందులోవున్న కొన్ని పేలుడు వస్తువులు పేలాయంటోంది. ఈ దుర్ఘటన సంభవించిందని తెలుస్తోంది

ప్రక్క అద్దాలు ఎగురుగొట్టి తెగ్రెవకు కొంత మంది ప్రయాణీకుల్ని బయటికి లాగారు మరికొందరు తెగ్రెవకు జారిపడ్డారు. సీటు మీదుగా మంట వైపుకు దూకి ప్రాణాలు దక్కించుకున్నారు.

మందుగుండు పేలి బస్సు అంతా పొగ వ్యాపించడంతో ప్రాణాలు అరచేత బట్టుకుని ప్రయాణీకులు అతికష్టంమీద బయట పడ్డారు కాని వారి లగేజి ఏదీ మిగలకుండా అక్కడ నామరూపాలు లేకుండా అయింది.

మొదట సీట్లక్రింద వున్న మందుగుండు సామాగ్రి పేలి మంటలు రేగటం వల్ల బస్సు పూర్తిగా దగ్ధం చేశాయి

ఈ నెల 28 వ తేదీన దక్షిణభారతంలో మాజీ కాంగ్రెస్ నాయకుడు శ్రీ కె. చిదంబరం అధ్యక్షతన రాష్ట్ర బస్సు ఎమ్ప్లాయీస్ సంఘ కార్యవర్గం సమావేశమై ప్రయత్నం బస్సు చార్జీలను పెంచినందు తీవ్రంగా విమర్శించింది.

హర్యానా మంత్రి కాంగ్రెస్‌లో పున-ప్రవేశం

న్యూఢిల్లీ అక్టోబరు 21

హర్యానా సంయుక్త దళ్ మంత్రివర్గం నుండి రాజీనామా చేసిన హర్యానా ఆహార శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ మోహన్‌లాల్ ధార్ తాను తిరిగి కాంగ్రెస్‌లో చేరినట్లు ప్రకటించారు.

తన రాజీనామావల్ల, సంయుక్త దళ్ మంత్రివర్గంలో కీలించి పోయిందనిఅన్నారు 79 మంది సభ్యులున్న శాసనసభలో సంయుక్తదళ్‌కు యిప్పుడు 30 మంది సభ్యులు మాత్రమే వున్నారని చెప్పారు.

తన రాజీనామా లేఖను ముఖ్యమంత్రికి పోస్టుద్వారా పంపానని గవర్నరుకు కూడా రాజీనామాసమర్పణం తెలియజేశానని అన్నారు.

జూన్‌లో డాక్టర్ కాంగ్రెసుకు రాజీనామా చేసి రావు బిరేంద్రసింగ్ మంత్రివర్గంలో చేరాడు.

రాష్ట్ర ఆహార విధానానికి విరసనగా తాను రాజీనామా చేస్తున్నానని చెప్పాడు.

కొంతమంది జనసంఘ వర్తకుల లాభాన్ని నిమిత్తం హర్యానానుంచి జొన్నలు రవాణాకు ముఖ్యమంత్రి అంగీకరించారని తెలిపాడు.

హర్యానా సంయుక్తదళ్ ప్రభుత్వానికి సిద్ధాంతాలుకాని, నూతనాలుకాని లేవని అన్నారు.

తాడిపత్రి తాలూకాలో 30 విశాలాంధ్ర చందాలు పెంపు

తాడిపత్రి, అక్టోబరు 29

తాడిపత్రి తాలూకాలో విశాలాంధ్ర మహోత్సవ సందర్భంగా విశాలాంధ్ర పత్రికకు 30 చందాలను ఆదివారం పార్టీ కార్యకర్తలు చేర్పించారు.

వీటిలో 4 సంవత్సర చందాలు, 4 అర్ధ సంవత్సర చందాలున్నాయి.

తాడిపత్రి ఏజెన్సీకి 20 చందాలు, యూటీకి ఏజెన్సీకి 6 చందాలు పెంచారు పోస్టల్ ద్వారా పంపమని 2 చందాలు పంపించారు.

హైదరాబాద్‌లో జాన్సన్ దిష్టిబొమ్మ దహనం

విద్యార్థులచే వియత్నాం యుద్ధవ్యతిరేక ప్రదర్శన

హైదరాబాద్, అక్టోబరు 21

వియత్నాంలో అమెరికా దురాక్రమణను విరసించుతూ అమెరికా కల్చరల్ సెంటర్ ముందు ప్రదర్శన జరిపిన విద్యార్థులు నిన్నరాత్రి జాన్సన్ దిష్టిబొమ్మను తగలబెట్టారు.

వియత్నాం యుద్ధానికి స్వస్తి చెప్పాలని కోరుతూ అంతకుముందు విద్యార్థులు నగర వీధులగుండా ఊరేగింపు జరిపారు.

సింగరేణి కార్మిక సమ్మె

సంఘీభావ నిరాహార దీక్షలకు రాష్ట్ర కార్మిక సంఘాల నిర్ణయం

హైదరాబాద్, అక్టోబరు 29

ఎ పి టి యు సి, హెచ్ ఎం ఎస్, ఐ ఎన్. టి యు సి; హెచ్ ఎం పి ప్రదేశ్ బ్యాంకు ఎంప్లాయీస్ ఫెడరేషన్, సిటీ ట్రేడ్‌యూనియన్ కౌన్సిల్ తదితర కార్మికసంఘాల ప్రతినిధులు నేడిక్కడ సమావేశమై సింగరేణి గని కార్మిక సమ్మెపట్ల సంఘీభావాన్ని ప్రదర్శిస్తూ, నవంబరు నాల్గవ తేదీనుండి 6 వ తేదీవరకు నిరాహారదీక్షలు జరపాలని నిర్ణయించుకున్నారు.

సమావేశాన్ని ఎ.ఐ.టి.యు.సి. ప్రధాన ఉంటారు.

కార్యదర్శి సత్యనారాయణ రెడ్డి ఏర్పాటు చేశారు.

వివిధ కార్మిక సంఘాల ప్రతినిధులు సమావేశ నిర్ణయానుసారం శ్రీ సత్యనారాయణ రెడ్డి (ఎ.ఐ.టి.యు.సి.) శ్రీ ఎస్ వి గిరి (హెచ్ ఎం. ఎస్) శ్రీ నరసింహారెడ్డి. (హెచ్ ఎం. పి) ఎత్తుతులు నవంబరు 4, 5, 6 తేదీలలో హైదరాబాద్‌లోని సింగరేణి గనుల మేనేజిమెంటు కేంద్ర కార్యాలయం ఎదుట నిరాహారదీక్ష చేయవలసివుంది.

అలాగే వివిధ కార్మిక సంఘాల నాయకులు నవంబరు మొదటివారంలో సమ్మె ప్రాంతాలను సందర్శిస్తారు. ఈ ప్రతినిధి వర్గంలో శ్రీ ముత్తం మొహియుద్దీన్ శ్రీ సత్యనారాయణరెడ్డి, యస్. వి. గిరి ప్రభృతులు

ఈ సందర్భంగా రామగుండంలో 2 వ తేదీ బహిరంగసభ జరుగుతుంది ఈ ప్రతినిధివర్గం రామగుండం, బెల్లంపల్లి తదితర సమ్మె ప్రాంతాలలో పర్యటిస్తుంది.

మూడవ తేదీన కొత్తగూడెంలో పెద్ద ఎత్తున కార్మిక ప్రదర్శన ఏర్పాటు చేస్తారు

సింగరేణి గని కార్మిక సమ్మెపట్ల సంఘీభావం ప్రదర్శిస్తూ. రాష్ట్రంలోని కార్మిక వర్గం తీసుకోవలసిన భవిష్యత్ కార్యాచరణను వివిధ కార్మిక సంఘాల ప్రతినిధులు నవంబరు 12, సమావేశమై నిర్ణయిస్తారని. సమావేశ కర్త శ్రీ సత్యనారాయణరెడ్డి తెలియజేశారు.

సూర్యాపేట తాలూకాలో వర్షాభావం

వరి, మెట్టపైర్లు ఎండిపోతున్నస్థితి

సూర్యాపేట అక్టోబరు 21

సూర్యాపేట తాలూకాలో కరువు పరిస్థితి రోజు తీవ్రంగా వుంది. ఈ తాలూకాలోని మంటలు పూర్తిగా ఎండిపోయాయి మెట్టపైర్లు వానలు లేకపోవడం ఎండిపోతున్నాయి రైతులు పూర్తిగా నిరాశా పడుతున్నారు. జీవనవృత్తి ఎలా గడుస్తుందోయని ప్రజలు భయాందోళనలు చెందుతున్నారు.

★ ★

తల్లిని పూజించేవానికి దైవపూజలేల? తండ్రి కల్గిన పెన్నిధానమేల? అని ఒక మహాకవి అన్నాడు. దైవలీల! ఊహ తెల్సినాటి నుంచి తల్లి తప్ప తండ్రి జీవించివున్నా పరిస్థితుల ప్రభావంతో దూరమై అలమటించే అభాగ్యుల్లలో నేనొకణ్ణి. నా తండ్రి జీవించే వున్నారంటి తల్లి. ఆమె నొసటి కుంకుమ తప్ప నమ్మడానికి నాకు వేరే ఆధారంలేదు. ఎంతో కష్టపడి చదువుకుని ఓ కాలేజి లెక్చరరు నయ్యాను. డాక్టరేట్‌కు థీసిస్ రాద్దామని నేను పనిచేసే కాలేజీలోనే ప్రొఫెసరు కృష్ణారావుగారిని సలహా కోరాను. గురువుగా వారివద్దకు వెళ్ళాను. ఆయన నన్ను, కన్నకొడుకులా చూశారు. ప్రతి జీవితం మీద కాలంపురుగు తన లీల చూపినట్లు పాతికేళ్ళ క్రితం గుర్తిది. గర్భవతియైన నా తల్లిని విడనాడి అన్యాయం చేసిన తండ్రి - నాకు గురువైన కృష్ణారావే అని తేలింది. రోజూ కాలేజీలో గౌరవించే కృష్ణారావుగారి ముఖమే చూడబుద్ధికాక పుచ్చోగానికి రాజీనామా చేశాను. ఆ సంగతి తెలిసి ఆయన నా వద్దకొచ్చారు. నాలో పాతుకుపోయిన క్రోధం అగ్నిపర్వతంలా బద్దలైంది. 'పుణ్యవతి' చిత్రంలో నన్ను 4-11-7 తేదీన చూసి ధర్మం చెప్పండి.

—ప్ర కా ష్

విశాలాంధ్ర

బొగ్గు కార్మికుల న్యాయమైన కోర్కెలు

ఆంధ్ర ప్రదేశ్‌లో ఒకే ఒక బృహత్ పరిశ్రమయిన సింగరేణి బొగ్గుగనులలో నలభై వేలమంది కార్మికులు పదిరోజులుగా సమ్మె చేస్తున్నారు. కార్మికుల న్యాయమైన కోర్కెలను మేనేజిమెంటు అంగీకరించలేదు. ప్రభుత్వం నియమించిన వేజ్‌బోర్డు సిఫార్సులను సైతం తృణీకరించినందువల్లనే బొగ్గు కార్మికులు సమ్మె చేయవలసి వచ్చింది

సింగరేణి బొగ్గు పరిశ్రమ ప్రభుత్వరంగంలో వుంది లోగడ ఐదున్నర కోట్ల పెట్టుబడికి అనుగుణమైన పుత్పత్తి లక్ష్యం 30 లక్షల టన్నుల బొగ్గును ఈ పరిశ్రమ యిదివరకే సాధించింది నాల్గో ప్రణాళికలో మరో 30 కోట్ల పెటుబడితో ఉత్పత్తి లక్ష్యాన్ని 80 లక్షల టన్నులకు పెంచాలని ప్రభుత్వం నిర్ణయించింది అందులో 17 కోట్లదాకా ఖర్చుచేశాక ఆర్థిక మాంద్యంపేరుతో అభివృద్ధి పథకాన్ని ప్రభుత్వం విరమించింది అందువల్ల కొత్త పెట్టుబడికి వడ్డీగా 70 లక్షల రూపాయలను మేనేజిమెంటు చెల్లించవలసి వస్తున్నదని తెలుస్తూంది

తమ కంపెనీ ఆర్థిక పరిస్థితులు బాగులేవనే సాకుతో మేనేజిమెంటు కార్మికుల న్యాయమైన కోర్కెలను నిరాకరించుతూంది అభివృద్ధి పథకాన్ని మధ్యలో విరమించినందువల్ల వచ్చే నష్టాన్ని అందుకు బాధ్యులైన కేంద్ర ప్రభుత్వమే భరించాలిగాని, ఆ దండుగను కార్మికులపై నెట్టడం సబబుకాదని సింగరేణి గని కార్మికుల సంఘాధ్యక్షులు శ్రీ రాజబహదూర్ గౌడ్ స్పష్టంగా నిరూపించారు

బీహారు, బెంగాల్ బొగ్గుగనుల్లోని విధానాన్నే తాము అనుసరించబోతున్నామని మేనేజిమెంటు మరో కుంటిసాకు చెబుతున్నది. 1949 లో గని కార్మికుల పరిస్థితులను పరిశీలించిన జాదవ్ కమిటీ సింగరేణి బొగ్గుగనుల ప్రత్యేక లక్షణాలను గమనించింది. 1954 మజుందార్ ట్రిబ్యునల్ కూడా తదనుగుణంగానే నిర్ణయించింది. ప్రస్తుత వేజ్‌బోర్డుకూడ ఆ సూత్రాన్ని గుర్తించి సిఫార్సులు చేసింది.

కాగా, సింగరేణి గనుల ప్రత్యేకతను గుర్తించబోమని మేనేజిమెంటు ప్రస్తుతం చేస్తున్న వాదన సమర్థనీయం కాదు వేజ్‌బోర్డు సిఫార్సులను ఆమోదించి, కార్మిక సంఘంతో తక్షణం ఒప్పందం చేసుకోవాలి.

సింగరేణి కార్మికుల న్యాయమైన కోర్కెలను ఆమోదించి, తక్షణం సమ్మె పరిష్కారానికి పూనుకోవడంలో ఆంధ్ర ప్రభుత్వానికి ప్రత్యేక బాధ్యత వుంది ప్రభుత్వ రంగంలోని పరిశ్రమలను, పేపర్ మిల్సు, సర్‌సిల్క్ ఫ్యాక్టరీ వగైరాలను ప్రైవేటు పెట్టుబడిదారులకు ముఖ్యంగా బిర్లా ముఠాకు ధారాదత్తం చేయడంలో కాంగ్రెసు మంత్రివర్గాలు యిదివరకే అపఖ్యాతిని గడించాయి.

ఇప్పుడైనా మంత్రివర్గం ఇంగితజ్ఞానాన్ని ప్రదర్శించాలి సింగరేణి బొగ్గుగనుల మేనేజిమెంటు సవ్యంగా వ్యవహరించునట్లు చూడాలసిన బాధ్యత వారిపై వుంది. కార్మికుల న్యాయమైన కోర్కెలను ఆమోదించుటద్వారా సత్వర పరిష్కారానికి పూనుకోవాలి.

హానోయ్‌పై బాంబుదాడికి ప్రపంచ శాంతిసంఘం ఖండన

అమెరికా అధ్యక్షునికి తంతి

మాస్కో, అక్టోబరు 24

ఉత్తర వియత్నాం రాజధాని నగరమైన హానోయ్‌పై అమెరికా బాంబులు దాడిని తీవ్రంగా అందిస్తూ, లెనిన్ గ్రాడ్‌లో సమావేశమైన ప్రపంచ శాంతి సంఘ కార్యవర్గం అమెరికా అధ్యక్షునికి ఒక టెలిగ్రామును పంపింది.

ఆ టెలిగ్రామ్‌లో యింకా యిలా వుంది: "మీరు యుద్ధ విస్తరణకు పూనుకొని మరో ప్రపంచయుద్ధాన్ని తెచ్చిపెట్టే ప్రమాదకర ప్రయత్నానికి దిగారు. ఈవిధంగా మీరు యావత్ మానవాళినే నవాలు చేయ తయారయ్యారు.

"మీ దుర్యత్నం నిరసిస్తూ అక్టోబరు 21 న ప్రపంచవ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు జరిపిన కార్మిక సంఘాలతోపాటు, ఉత్తర వియత్నాంపై బాంబులదాడిని యుద్ధవిరమణకు స్వస్తిచెప్పాలని, వియత్నాంనుంచి అమెరికా సైనికులు ఉపసంహరించడానికి, వియత్నాం ప్రజలకు తమ భవితవ్యాన్ని తామే నిర్ణయించుకునే హక్కును కలిగించాలని కోరుతున్నాము."

విశ్వ విద్యాలయ స్థాయిలో ఒకే ఒక బోధనా భాష

ప్రొఫెసర్ దోగ్రా ప్రసంగం

బరోడా, అక్టోబరు 21

వెకండరీ విద్యాస్థాయిలో సైతం ప్రాంతీయ భాషలో విద్యా బోధనకు దేశం పూర్తిగా పరిణతిచెంది ఉంటే ప్రస్తుత పరిస్థితిలో విశ్వవిద్యాలయ స్థాయిలో ప్రాంతీయ భాషలో విద్యాబోధన సాగించటం, దేశాభివృద్ధిని తిరోగమింప జేస్తుందని, సాంకేతిక విద్యా సంస్థల ప్రిన్సిపాళ్ళ సంఘ అధ్యక్షులు ప్రొఫెసర్ ఆర్. ఎన్. దోగ్రా నేడిక్కడ ప్రిన్సిపాళ్ళ సంఘ 26 వ వార్షిక సమావేశంలో అధ్యక్షోపన్యాసం చేస్తూ అన్నారు.

దేశ ఆర్థిక స్వయంపోషకత్వానికి భంగం కల్గించే ఎట్టి చర్యా గైకొనరాదని ఆయన అన్నారు.

వివిధ భాషలు గల సమాజంలో, వివిధ ఒకచోటనుండి మరోచోటికి వెళ్ళి పనిచేసేందుకు అవకాశం కల్పించేదృష్ట్యాను, కేంద్రీకృత మార్గంలో ఆర్థిక ప్రగతి సాధనతలపెట్టిన దృష్ట్యాను, ఉత్పత్తి కేంద్రాలు దేశంలోని ఆయా ప్రాంతాలలో సమానంగా నెలకొల్పు బడిలేనందునను, ఉత్పత్తి కేంద్రాలతోపాటు ఎక్కడా సౌకర్యాలు కల్పించబడి లేనందునా దేశంలో విశ్వవిద్యాలయ స్థాయిలో ఒకేఒక భాషను బోధన భాషగా ఉపయోగించవలసిన అవసరం కలదని ఆయన అన్నారు.

అయితే బోధనాభాషగా విదేశీభాష కావాలని తాను వాంఛించక పోయినప్పటికీ, ఇంగ్లీషును బోధనాభాషగా కొనసాగించకపోతే మనదేశంలోని శాస్త్రీయ, సాంకేతిక పరిజ్ఞానానికి, ప్రపంచ శాస్త్రీయ, సాంకేతిక పరిజ్ఞానానికి మధ్య అగాధం మరింత పెరగగలదని, ఆ విధంగా మనం విదేశాలపై ఎక్కువగా ఆధారపడే దమనకీడి పరిస్థితి ఏర్పడగలదని ఆయన వాదించారు.

దేశ ప్రజలలో సృజనాత్మక శక్తిని పెంపొందించాలంటే, ప్రాంతీయ భాషలలో విద్యాబోధన జరగాలనటంలో సందేహం లేదని, కనుక కనీసం త్వరలో హైస్కూలు స్థాయిలో విద్యాబోధన ప్రాంతీయ భాషలలో జరిగేట్లు చూడాలని ఆయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్ అవతరణోత్సవం

హైదరాబాద్ అక్టోబరు 29

రాష్ట్ర సమాచార మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణోత్సవాన్ని రాష్ట్ర మంతటా ఘనంగా జరపవలసిందిగా ప్రజలను కోరారు.

జాతి, మత, కుల, భాషా వివక్షత లేకుండా అందరికీ నవంబరు ఒకటి సర్వదినం అని తమ ప్రకటనలో పేర్కొన్నారు.

హైదరాబాద్‌లోని కారిబండలో ఈరోజున ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజ్ తెరువబడుతోంది

కాంగ్రెస్ అధ్యక్ష పదవికిపోటీతప్పదా?

నాయకుల మధ్య ఏకాభిప్రాయం కుదరనట్లు వార్త

జబల్పూరు, అక్టోబరు 29

మొదట అనుకున్న విధంగా కాంగ్రెస్ అధ్యక్షుని ఎన్నిక డిసెంబరు 1 న గాక డిసెంబరు 15 న జరుగుతుందని నేడిక్కడ ప్రకటించారు.

కాంగ్రెస్ అధ్యక్షుని ఎన్నిక విషయంలో తమ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీలను సంప్రదించవలసి వున్నదని కొందరు సభ్యులు చెప్పిన దృష్ట్యా కాంగ్రెస్ కార్యవర్గం నేటి ఉదయం ఈ నిర్ణయాన్ని తీసుకొన్నది.

కాంగ్రెస్ కార్యవర్గం తిరిగి నవంబరు 16 న ఢిల్లీలో సమావేశమౌతుంది. కాంగ్రెస్ అధ్యక్షుని ఎన్నికలో ఏ కాంప్రమాయాన్ని సాధించేందుకు అస్పష్టత అవసరమైనదా అనుకుంటాయని భావించబడుతున్నది.

నేటిఉదయం కాంగ్రెస్ కార్యవర్గం సమావేశం జరిగేముందు, కాంగ్రెస్ అగ్రనాయకుల మధ్య కాంగ్రెస్ అధ్యక్షుని ఎన్నిక విషయమై చర్చలు జరిగాయి. ఈ సంప్రదింపుల నిమిత్తమే గత రాత్రి ఎ. ఐ. సి. సి. సమావేశాన్ని సైతం రద్దు చేసుకున్నారు.

కాంగ్రెస్ అధ్యక్షపదవిలో శ్రీ కామరాజ్ కొనసాగాలని, పార్టీ నాయకత్వంలోమార్పు రావాలని శ్రీమతి ఇందిరాగాంధీ అభిలషిస్తున్నారు. ఆమె శ్రేయోకులు మూర్తి, జగ్‌జీవన్‌రామ్, నిజలింగప్ప బ్రహ్మానందరెడ్డి ప్రభృతులతో చర్చలు జరిపారు.

ఈ చర్చల ఫలితంగా కాంగ్రెస్ అధ్యక్షుని ఎన్నిక విషయంలో ఏకాభిప్రాయం రాలేదని వెల్లడైంది.

శ్రీ నిజలింగప్ప నేటి ఉదయం శ్రీ కామరాజ్‌ను కలుసుకొని సంప్రదించారు. ఏకగ్రీవంగా ఎన్నుకుంటే తప్ప, తాను కాంగ్రెస్ అధ్యక్ష పదవిలో ఉండబోనని శ్రీ కామరాజ్ చెప్పినట్లు తెలియవస్తున్నది.

శ్రీ కామరాజ్ మరికొంత కాలంపాటు కాంగ్రెసు అధ్యక్ష పదవిలో వుండాలని శ్రేయోకులు ఎస్. కె. పాటిల్, నిజలింగప్ప కోరుతున్నారు.

కాంగ్రెస్ అధ్యక్షుని ఎన్నిక విషయం ఏకాభిప్రాయం వ్యక్తం కాకపోతే, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీయే కాంగ్రెస్ అధ్యక్షత పదవిని పైకం స్వీకరించాలని కొందరు సూచించారు.

కాంగ్రెస్ అధ్యక్ష పదవికి శ్రేయోకులు నందా, దేవర్, సంజీవయ్య, రాంసుభాగ్ సింగ్, బాలారామ్ భగత్‌ల పేర్లు వినవస్తున్నాయి.

దక్షిణ కొరియాకు అణ్వాస్త్ర నౌకల తరలింపు

అమెరికా చర్యకు ఉత్తర కొరియా నిరసన

మాస్కో, అక్టోబరు 28

అమెరికా అణ్వస్త్రాయుధాలతో నిండిన నౌకలను, మిస్సైలీలను దక్షిణ కొరియాకి పంపి ఒక కొత్త యుద్ధాన్ని దుర్మార్గంగను ప్రారంభిస్తోందని నిన్న ఉత్తర కొరియా ప్రభుత్వం ప్రకటించింది.

కొరియా రాయబారి జాన్ యి జోన్ ఒక పత్రికా గోష్ఠిలో ఈ ప్రకటనను చదివి వినిపించారు.

ఈ విషయాన్ని సోవియట్ వార్తాసంస్థ టాస్ ప్రకటించింది. ఆ ప్రకటనలో ఇంకా ఇలా ఉంది: అమెరికా సామ్రాజ్యవాదులు వియత్నాంలో దుర్మార్గమైన జరిపిన వైపరీత్యం నానూ, రాజకీయంగానూ దావుదెబ్బ తిన్నారు. ఇప్పుడు కొరియాలో మరలా దుర్మార్గమైన తలపెట్టినట్టున్నారు.

కొరియా ప్రజాస్వామ్య ప్రభుత్వానికి వ్యతిరేకంగా అమెరికా సామ్రాజ్యవాదులు దక్షిణ కొరియాలో బలవంతంగా యుద్ధ సన్నాహాలు చేయిస్తున్నారు" అని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ఐ. రా. స. లో సోవియట్ ప్రకటన

ఐక్యరాజ్యసమితి, న్యూయార్క్, అక్టోబరు 27

అమెరికా జపాన్‌లు కలసి ఉత్తర కొరియాపై వ్యతిరేకంగా ఒక సంయుక్త ప్రారంభించారని సోవియట్ బృందం ప్రకటించింది.

సోవియట్ రాయబారి విక్టోరోవిచ్ టి ఫెరెంకో బృందం సర్వప్రత్య సమావేశం రాజకీయ సంస్థానికి ఉత్తర కొరియా ప్రభుత్వం పంపిన మెమోరాండం గురించి తెలుపుతూ పై విధంగా అన్నారు.

వచ్చేవారం ఈసమస్య బృందంలో చర్చించబడుతుంది.

క్రిందటి అక్టోబరులో అమెరికా అధ్యక్షుడు జాన్సన్ వియోర్‌లో వర్యటించి ఈ క్షుద్ర వన్నారని, అమెరికా సామ్రాజ్యవాదులు యుద్ధాన్ని ప్రారంభించటానికి యత్నిస్తున్నారని ఆయన తెలిపారు. తర్వాత తంగానే కొరియా పరిహద్దులలో ఉభయ సైనికుల మధ్య క్లిష్ట పరిస్థితి ఏర్పడి వుందనీ అది ఏక్షణాన్నైనా యుద్ధంగా పరిణమిల్లగలదని ఆయన పేర్కొన్నారు.

దక్షిణకొరియామంత్రి రాజీనామా

ఉత్తరకొరియా ప్రతిపాదన చేసిన ఆరోపణలను సర్వసత్య సమావేశం చెప్పి పెట్టనీ దక్షిణకొరియానుంచి అమెరికా బలగాలను వెనక్కు మరల్చాలన్న సోవియట్ ప్రతిపాదనను సమావేశంలోనే పెట్టుచుంటానీ దక్షిణకొరియా విదేశాంగమంత్రి క్యుహాన్ బోయ్ ఎగటికలబడకంటూ రాజీనామా చేశారు. వియత్నాం యుద్ధంలో తాము పాల్గొనటం కొంచెం ప్రతిపాదనలపై ప్రభావం చూపవచ్చునని, అయినా తాము అన్ని రాష్ట్రాలకు స్నేహితులమేనని ఆయన చెప్పుకున్నారు.

మత సామరస్యంకై పాటిల్ తీర్మానానికి ఆమోదం

జబల్పూరు, అక్టోబరు 29

శ్రీ ఎస్ కె. పాటిల్ ప్రతిపాదించిన 'మత సామరస్య' తీర్మానంపై చర్చలకై ఎ ఐ. సి. సి. సమావేశం నేటి ఉదయం తిరిగి ప్రారంభమైంది.

దేశంలో అశాంతి పరిస్థితులను మత శక్తులు సృష్టిస్తే కేంద్ర ప్రభుత్వం, అలాగే దేశ ప్రజలు, జాతీయ సమైక్యతను, సామరస్య వాతావరణను తీవ్ర కృషి జరపాలని ఆ తీర్మానంలో పేర్కొన్నారు.

మత శక్తుల వల్ల దేశంలో ఏర్పడే పరిస్థితిని ఎప్పటి కప్పుడు సమీక్షించి, తగువర్యలను గైకొనేందుకు కాంగ్రెసు కార్యవర్గం ఉపసంఘాన్ని ఏర్పాటు చేయడం వల్ల ఆ తీర్మానంలో హర్షం ప్రకటించారు.

తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ శ్రీ ఎస్. కె. పాటిల్ సభలో ప్రసంగించారు. మతశక్తులే లాలా 'సిగ్నల్ పైనా'వని ఆయన అన్నారు.

కొన్ని విద్రోహశక్తుల దౌర్జన్యాలవల్లనే ఇటీవల దేశంలో మత కల్లోలాలు సంభవించాయని తాను విశ్వసిస్తున్నట్లు శ్రీ పాటిల్ చెప్పారు.

మత సామరస్యాన్ని సాధించడంలో దేశంలోని మెజారిటీగావున్న హిందువులపై అధిక తర బాధ్యత వున్నదని ఆయన అన్నారు.

తీర్మానాన్ని బలపరుస్తూ కేంద్ర పరిశ్రమల అభివృద్ధి శాఖమంత్రి శ్రీ వజ్రుద్దీన్ అలీ అహమ్మద్ ప్రసంగించారు. ఇప్పటికి స్వాతంత్ర్యం వచ్చి 20 సంవత్సరాలు గడిచినా, దేశ స్వాతంత్ర్యానికి, దేశ రాజకీయ ఎదిగిన్లికి ప్రమాదాన్ని తెచ్చిపెడుతూ విచ్ఛిన్నకరశక్తులు తలెత్తుతున్నాయన్నారు.

భారతదేశంపట్ల ముస్లిములకు విధేయత లేదని హిందువులు భావించటంవల్ల తమ ఆస్తిపాస్తులను, ప్రాణానికి రక్షణలేదని ముస్లిములు భయపడటంవల్ల మత కొట్లాటలు సంభవిస్తున్నాయని అన్నారు.

భారతదేశంపై చైనా, పాకిస్థాన్ దాడి సమయంలో దేశభక్తిని ముస్లిములు ప్రదర్శించారని తమకు వారికి దేశభక్తి లేదని భావించడం పొరపాటని ఆయన అన్నారు. ముస్లిముల భయాందోళనలు తొంగిచూడకుండుకు తగు చర్యలు గైకొనాలని ఆయన అన్నారు.

మతసామరస్యాన్ని కాంక్షించే వివిధ రాజకీయ సంస్థల సహకారాన్ని, ప్రభుత్వమూ, కాంగ్రెస్ పార్టీ తీసుకోవాలని ఆయన అన్నారు.

శ్రీ వీట్ గోవిందదాస్ (మధ్య ప్రదేశ్) మాట్లాడుతూ, నైతిక, సాంస్కృతిక బోధనల ద్వారా ప్రజల హృదయాల్లో మార్పు తీసుకొనాలావలసి. అప్పుడే మత సామరస్యసాధన సాధ్యమని అన్నారు.

శ్రీ రామనారాయణ్‌సింగ్ (యు. పి.) మాట్లాడుతూ, కాంగ్రెసేతర ప్రభుత్వాలుగల రాష్ట్రాలలోనే మత కొట్లాటలు జరిగాయని, వాటిని ఆ ప్రభుత్వాలు సమర్థవంతంగా అణచివేయలేక పోయాయని, మహారాష్ట్ర, కాశ్మీర్‌లలో మత కల్లోలాలను కాంగ్రెస్ ప్రభుత్వాలు సమర్థవంతంగా అణచి వేశాయని అన్నారు.

శ్రీ కేశీర్‌లో ఉర్దూ సమస్యపై ప్రభుత్వ పక్షంలోని కమ్యూనిస్టుపార్టీ, జనసంఘాలు విద్వేషాన్ని మార్గాలను చేబట్టాయని తత్ఫలితమే రాంచీ ఘటనలని ఆయన ఆరోపించారు. ఈ పరిస్థితిని అవకాశంగా తీసుకొని ముస్లిం లీగ్ తన రెండువేళల సిద్ధాంతాన్ని ముందుకు తీసికొనిపోయేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు.

మత కల్లోలాలు జరిగిన చోట్లకు కాంగ్రెస అగ్రనాయకులు వెళ్ళటంలోనూ, ప్రశాంత పరిస్థితిని నెలకొల్పటంలోనూ విఫలమయ్యారని ఆయన విమర్శించారు.

మతతత్వాన్ని జనసంఘీయులు, హిందూ తర్కలను మార్క్సిస్టులు రెచ్చగొడుతున్నారని శ్రీ మోహన్‌లాల్ (సంబాల్) విమర్శించారు.

సమావేశంలో ఈ తీర్మానంపై శ్రీయోకులు సయ్యద్ మీర్‌కాసిమ్ (కాశ్మీర్), అహమ్మద్ బక్‌హిందీ (రాజస్థాన్) ప్రభృతులు ప్రసంగించారు.

తీర్మాన ఆమోదం

శ్రీ ఎస్. కె పాటిల్ 'మతసామరస్యం' పై ప్రతిపాదించిన తీర్మానాన్ని కొన్నిసవరణలతో ఆమోదించిన అనంతరం. ఎ.ఐ.సి.సి సమావేశం వాయిదావేయబడింది.

కలకత్తా జహీరంగ మార్కెటులో ఒక కిలో చక్కెర ధర రు 6 నుండి 8 వరకు అమ్ముతున్నారు. కాళీపూజ దీపావళి పండుగల సమయంలో చక్కెర నిల్వలకు కానందున ధరలు విపరీతంగా పెరిగిపోయాయి.

కేరళ మార్క్సిస్టులకు ఎస్. ఎస్. పి. హెచ్చరిక

కాలికట్, అక్టోబరు 23

కేరళ ఐక్య సంఘటనలో భాగస్వామియైన మార్క్సిస్టుపార్టీ, తాను పెద్ద పార్టీ అన్నదురహంకారంతో ఐక్య సంఘటనలోని ఇతర పార్టీలమీద అధికారం చలాయించబూనుకుంటే తాను సహించబోనని కేరళ సంయుక్త సోషలిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ కె. కున్హిరామ్ ఇరూప్ నేడు మార్క్సిస్టులను హెచ్చరించాడు.

కేరళ ఐక్యసంఘటనలోని ఇతర ప్రధాన పక్షాలైన కమ్యూనిస్టుపార్టీ, ఎస్. ఎస్. పి. లమీద మార్క్సిస్టులు ఇటీవల విమర్శలకిగిన విషయం విశాలాంధ్ర పాఠకులకు పరిచితమే

"మార్క్సిస్టుపార్టీని మేము బలహీనపరుస్తున్నామని వారు ఆరోపిస్తున్నారు. అయితే వారి పార్టీని బలోపేతం చేస్తానని మేమన్నదూ వాగ్దానం చెయ్యలేదు" అని శ్రీ కున్హిరామ్ అన్నాడు.

"సమన్వయ సంఘంలోనూ, ఐక్యసంఘటనలోనూ ఉంటూ పక్షాలకు సేవ చేయటమే మా ప్రధాన బాధ్యత అంతేగాని మార్క్సిస్టులతో, మరొకరితో ఇష్టమయ్యేట్టు నడుచుకోవటం మాబాధ్యత కాదు." అని శ్రీకున్హిరామ్ అన్నారు.

కాంగ్రెస్‌తో కలసి ఎస్. ఎస్. పి. ప్రభుత్వాన్ని స్థాపించాలని ప్రయత్నిస్తున్నదన్న మార్క్సిస్టుల ఆరోపణలను ఖండించుకోవలసిందిగా శ్రీ కున్హిరామ్ మార్క్సిస్టులకు సవాల్ చేశాడు.

త్వరలో మరో అపూర్వ అంతరిక్ష ప్రయోగం

తమదేశం తలపెట్టినట్లు మద్రాసులో సోవియట్ రాయబారి వెల్లడి

మద్రాసు, అక్టోబరు 29

సోవియట్ యూనియన్ కొద్ది రోజులలోనే మనుష్యులతో గూడిన ఒక కొత్త రకపు అంతరిక్ష నౌకను ప్రయోగించనున్నది.

భారతదేశంలో సోవియట్ రాయబారి శ్రీ పెరూవ్ నేడిక్కడ ఈ విషయం వెల్లడించారు.

ఒకవేళ ఈ అంతరిక్ష నౌక భారతదేశంలో దిగటం జరిగితే, అందులో కావలసిన సహాయాన్ని చేయవలసిందిగా భారతదేశాన్ని సోవియట్ యూనియన్ కోరింది.

హైదరాబాద్ న్యాయ కళాశాల విద్యార్థి యూనియన్లు న్యాయమూర్తి శ్రీ శేషాచలపతి ఈనెల 21 వ తేదీన ప్రారంభోత్సవం చేశారు.

తెనాలి టి. యు. రాజకీయ పాఠశాల సమాప్తి: 30 మంది కార్యకర్తలకు శిక్షణ

తెనాలి, అక్టోబర్ 21

భారత కమ్యూనిస్టుపార్టీ ప్రదేశ్ కౌన్సిల్ ట్రేడ్ యూనియన్ కార్యకర్తల శిక్షణను ఏర్పాటు చేసిన రాజకీయ పాఠశాల సమాప్తంగా ముగిసింది. వివిధ జిల్లాలనుండి వివిధ యూనియన్లను నిర్వహిస్తున్న 30 మంది కార్యకర్తలు యీ పాఠశాలలో శిక్షణ పొందారు. ఈ పాఠశాల 20.10.67 నుండి 27.10.67 వరకు తెనాలిలో నిర్వహింపబడింది.

ఈ పాఠశాలకు ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రదేశ్ కమ్యూనిస్టు నాయకులు శ్రీ బోళ్ళభట్ల ప్రారంభోత్సవం జరిపారు. వారే చివరి వరకు ఈ పాఠశాలకు ప్రిన్సిపాల్‌గా వుండి ఈ నిర్వహణను జయప్రదంగా కొనసాగించారు.

అధ్యాపకులుగా ఆంధ్రప్రదేశ్‌లో కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతలలో ఒకరుగా వుండి, అనేకమంది పార్టీ కార్యకర్తలకు సిద్ధాంత విషయాలపై శిక్షణ నివ్వడంలో అగ్రగాములుగా వుంటున్న శ్రీ కంఠం పాటి సత్యనారాయణగారు చారిత్రక భౌతికవాదాన్ని బోధించారు.

ప్రదేశ్ కమ్యూనిస్టు నాయకులు, విశాఖ జిల్లా ట్రేడ్‌యూనియన్ నాయకులలో ఒకరు అయివుండి మార్క్సిస్టు అర్థశాస్త్ర బోధనలో అరితేరిన శ్రీ వై. విజయకుమార్ అర్థశాస్త్రాన్ని బోధించారు.

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘ ప్రధాన కార్యదర్శి, ప్రదేశ్ కమ్యూనిస్టు నాయకులు, పార్టీ నిర్మాణ సూత్రాల బోధనలో నిగ్గుతేరిన శ్రీ జి. యల్లమందారెడ్డి పార్టీ నిర్మాణాన్ని గురించి బోధించారు

శ్రీ జోస్యభట్ల, కార్మికోద్యమ చరిత్ర, కార్మిక సంఘాల పని విధానం, కార్మిక సంఘాలలో ప్రజాస్వామ్య కార్మిక సంఘాలలో పార్టీ నిర్మాణం కార్మికులకు రాజకీయ చైతన్యం కలుగచేయడం అనే విషయాలను బోధించారు.

కార్యకర్తలు అత్యుత్సాహంతో క్లాసులో పాల్గొన్నారు. క్లాసుల అనంతరం, యీ క్లాసులలో బోధించిన విషయాలు, కార్మికోద్యమ నిర్మాణంలో తమకు ఎంతగానో కొత్తదనమైనవి. కార్మికులలో రాజకీయ చైతన్యం కలిగించి, వారిని విప్లవ కార్యోన్ముఖులుగా చేయడానికి సహాయపడతాయనీ, కార్యకర్తలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. స్కూళ్లు నడపడంలో భవిష్యత్తు సూచనలిచ్చారు.

అతి స్వల్ప వ్యవధిలో బాధ్యత తీసుకుని తెనాలిలో యీ వారాలను దక్కడానికి ఏర్పాట్లు చేసిన తెనాలి ఎడ్డణ, తాలూకా కమిటీలను ముఖ్యంగా స్థానిక పార్టీ, టి.యు నాయకులు శ్రీయుతులు కేసర సాంబశివరావు, శ్రీదాసరి పూడిసాంబశివరావు, నటరాజు, శ్రీ రాని సుబ్బారావులను స్కూలు తరపున పార్టీ రాష్ట్ర కౌన్సిల్ తరపున శ్రీ బోళ్ళభట్ల అభినందించారు. హోటలుపని కార్యకర్తలుకూడా తమ అభినందనలు తెలిపారు.

ఉస్మానియా సెనేట్ సమావేశం

ఎగ్జామినేషన్ కంట్రోలరు నియామకంపై పలువురి సభ్యుల విమర్శల పరంపర

హైదరాబాదు, అక్టోబరు 28

ఉస్మానియా విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాలల్లో ప్రవేశపెట్టనున్న రెండేళ్ళ పి. యు. సి. కోర్సును గురించిన విషయ నిర్ణయమును ప్రభుత్వాన్ని సంప్రదించిన తరువాత నిర్ణయించగలమని ఉపాధ్యక్షులు శ్రీ డి. ఎస్. రెడ్డి ఈరోజు జరిగిన సెనేట్ సమావేశంలో తెలియజేశారు.

ఎగ్జామినేషన్ కంట్రోలరు నియామకం గురించి సెనేట్ సమావేశంలో కొంత తర్జన భర్జన జరిగింది. ప్రస్తుతం ఈ పదవిలో నియమించబడిన వ్యక్తి అధ్యాపకుడుగా పని అనుభవం వున్నవాడనీ, విశాఖ కళాశాలలో అధ్యాపకులుగా పనిచేశారనీ, వైస్ ఛాన్సలర్ తెలియజేశారు. ఈ పదవికి విద్యార్థులకు గురించి నిర్దిష్టమైన నిబంధనలు లేవనికూడా ఆయన తెలియజేశారు.

ఈయనమీద కొన్ని ఆరోపణలు వున్న విషయం తనకు తెలియదని వైస్ ఛాన్సలర్ అన్నాడు.

ఈ సంవత్సరం పరీక్ష ఫలితాల ప్రకటనలో ఆలస్యం జరిగిన సంఘటనలు ఏమీలేవనీ, అయితే ఫలితాల ప్రకటనలో కొన్ని తప్పులు వున్న సంఘటనలు వున్నాయనీ వైస్ ఛాన్సలర్ తెలియజేశారు.

క్రితం సంవత్సరంలోగల ఎని ఛారాన్ని బట్టి ప్రతిసంవత్సరం క్రొత్త అధ్యాపకుల నియామకం జరుగుతుందని ప్రకటించిన ప్రతిఉద్యోగానికి తప్పనిసరిగా నియామకం అంశిత అవసరమైన ఏమీ లేదని విశ్వవిద్యాలయానికి ఆయన తెలియజేశారు.

అయితే అంతిమ నిర్ణయం దేశ పార్లమెంటుపై ఆధారపడి ఉన్నది.

ఇక్కడ ఒకవక్తగారిస్థితో మాట్లాడుతూ కొన్ని విధానాలైన నేరాలపై మరణ శిక్షను రద్దు పరచటానికి సోవియట్ న్యాయ విధాన వేత్తలు యోచిస్తున్నారని ఆయన తెలిపారు.

ప్రస్తుతం హత్య, మానభంగం పెద్ద మొత్తంలో ప్రభుత్వ ధనాపహరణ, ప్రభుత్వ వ్యక్తి హత్య దొంగ మారకం సృష్టించటం వంటి పెద్ద నేరాలకు సోవియట్‌లో అతి పెద్ద శిక్షలు విధించబడుతున్నాయి.

వీటిలో కొన్నిటిపై శిక్షలు తగ్గించబడతాయని గోర్బాచెవ్ తెలియచేస్తున్నారు

ఎ.ఐ.సి.సి.సమావేశం

అరగంటసేపు నిలిపివేత

జబల్‌పూర్, అక్టోబరు 28

శ్రీ భగత్‌జా అవాద్, నేటి సాయంత్రం హిందీలో ప్రసంగిస్తూ వుండగా, ప్రజలు ముందుకు తోసుకువచ్చి సభ్యుల స్థానాలను ఆక్రమించారు. కాంగ్రెసు నాయకులు, పేదాదళ్ వలంటీర్లు ఎన్ని విజ్ఞప్తులు చేసినా ఫలితం లేకపోవడంతో ఏ. ఐ. సి. సి. సమావేశాన్ని అరగంటసేపు ఆపివేయవలసి వచ్చింది.

సభ్యుల స్థానాల్లో కూర్చున్న ప్రజలు యీకముందుకు రాకుని, కాంతియుతంగా వుంటామని చెప్పడంతో, తర్వాత సమావేశం కొనసాగింది.

కేంద్ర చక్కెర వేతనాల సంఘ విచారణ వాయిదా

హైదరాబాదు, అక్టోబరు 28

చక్కెర పరిశ్రమకు సంబంధించిన కేంద్ర వేతనాల సంఘం హైదరాబాదులో జరుపవలసిన విచారణ కొన్ని అనివార్యమైన కారణాల వల్ల వాయిదావేయబడినది ఈ వేతనాలసంఘ హైదరాబాదుకార్యాలయంవారు తెలియజేశారు.

అధ్యాపకుల అవనతపరిభృతి

పరిమితి విధిస్తూ ఉస్మానియా సెనేట్ నిర్ణయం

హైదరాబాద్, అక్టోబరు 28

కళాశాలలో పార్ట్-టైమ్ పనిచేసే అధ్యాపకులకు ఇవ్వవలసిన ప్రతిఫలాన్ని గురించి ఉస్మానియా విశ్వవిద్యాలయ సెనేట్ ఈరోజు ఒక సవరణను ఆమోదించింది.

విశ్వవిద్యాలయ కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకుల సంవత్సరం మొత్తం మీద అందవలసిన రు 1500 మించి ప్రతిఫలం పొందరాదని యీ సవరణ తీర్మానం పరిమితి విధించింది.

ఈ సవరణ తీర్మానం 1967వ సంవత్సరం మార్చి 10 వ తేదీ నుండి అమలులోకి వచ్చినట్లుగా భావించబడుతుంది.

స్వల్ప నేరాలకు మరణదండనం

సోవియట్ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు సిఫారసు

మాస్కో, అక్టోబరు 28

సోవియట్ 1917 అక్టోబరు విప్లవం 50 వ వార్షికోత్సవం సందర్భంగా చిన్ననేరస్థులకు శిక్షలు తగ్గించుతూ సోవియట్ సుప్రీంకోర్టు సిఫార్సు చేసిందని సుప్రీంకోర్టు అధ్యక్షులు అలెగ్జాండర్ ఎస్ గోర్కిన్ నేడు తెలియచ్చారు.

అయితే అంతిమ నిర్ణయం దేశ పార్లమెంటుపై ఆధారపడి ఉన్నది.

ఇక్కడ ఒకవక్తగారిస్థితో మాట్లాడుతూ కొన్ని విధానాలైన నేరాలపై మరణ శిక్షను రద్దు పరచటానికి సోవియట్ న్యాయ విధాన వేత్తలు యోచిస్తున్నారని ఆయన తెలిపారు.

పాల్వంచవిద్యార్థులపై పోలీసుల లాఠీఛార్జి

ఫీజుల హెచ్చింపుకు నిరసనగా ఖమ్మం జిల్లాలో హైస్కూలు విద్యార్థుల సమ్మె

(విశాలాంధ్ర విలేకరి)

పాల్వంచ, అక్టోబరు 28

ఫీజుల హెచ్చింపుకు నిరసనగా ఖమ్మంజిల్లాలో హైస్కూలు విద్యార్థులు సాగిస్తున్న నిరవధిక సమ్మె సందర్భంగా నేడు పాల్వంచలో పోలీసులు విద్యార్థులపై లాఠీఛార్జి జరిపారు

ఇదివరకు విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారు. వారిని తదుపరి పాల్వంచ ఆస్పత్రిలో చేర్చారు, మరో 10 మంది విద్యార్థులు స్వల్పంగా గాయపడ్డారు.

కొత్తగూడెం విద్యార్థి సమ్మె కొనసాగింపు

కొత్తగూడెం, అక్టోబరు 28

ఫీజుల హెచ్చింపుకు నిరసనగా కొత్తగూడెం హైస్కూలు విద్యార్థులు సాగిస్తున్న సమ్మె ఆందోళన నేడు 2 వ రోజు కొనసాగుతున్నది.

"పిల్లల జీతాలు తగ్గించాలి. తండ్రుల జీతాలు పెంచాలి" అని నినాదాలిస్తూ నేడు విద్యార్థులు కాంతియుతంగా ప్రదర్శన జరిపారు.

"మార్క్సిస్టులోకి వేళ్లూనిన రివిజనిజం"

శ్రీ సుందరయ్య విమర్శ

కాలికట్, అక్టోబరు 28

మార్క్సిస్టు పార్టీలో యే మేరకు రివిజనిజం వేళ్ళూని వుందో పరిశీలించి, దానిని నిర్మూలించటానికి తీసికోదగ్గ చర్యల గురించి చర్చలు ప్రారంభించామనీ, ప్రధానంగా ఈ అంశంపైననే ప్రస్తుతం యిక్కడ సమావేశమౌతున్న తమ పార్టీ కేంద్ర కమిటీ చర్చలు జరుగుతాయని మార్క్సిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ సుందరయ్య నేడిక్కడ పత్రికల వారికి చెప్పాడు.

నేడు ప్రారంభం అయిన పార్టీ కేంద్ర కమిటీ సమావేశానికి శ్రీ రణదివే అధ్యక్షత వహించారు.

నిర్మాణ సమస్యలను గురించి చర్చించేటప్పుడు ఉత్తరప్రదేశ్‌లోని ఉగ్రవాదుల పార్టీ వ్యతిరేక చర్యలు ప్రస్తావనకు వస్తాయని ఆయన అన్నారు.

రివిజనిస్టుల నుంచి రాజీయంగా వేరుపడినా ఇంకా పార్టీలో ఆ ధోరణి పోలేదని అన్నారు.

శ్రీ శివకుమార్ మిశ్రా ఉత్తరప్రదేశ్ మార్క్సిస్టుపార్టీ కార్యదర్శి పార్టీకి రాజీనామా యిచ్చారా అన్న ప్రశ్నకు. పార్టీ వ్యతిరేక చర్యలతో శివకుమార్ మిశ్రాకు కూడా సంబంధం వుంది. అందువల్లనే ఈ సమస్యను కేంద్ర కమిటీ చర్చించుతున్నది" అన్నాడు.

ఉత్తరప్రదేశ్‌లో మాత్రమే ఉగ్రవాదుల బెడద ఎక్కువగా వుందా? అని విలేకరి అడిగిన ప్రశ్నకు అక్కడా అక్కడా అటువంటి వారు కొద్దిమంది వుండవచ్చునని సుందరయ్య అన్నాడు.

ఆయా రాష్ట్ర కమిటీలు వారి విషయం నిర్ణయించుకుంటాయని చెప్పాడు. యింకా అన్నాడు:

ఎ.ఐ.టి.యు.సి. లోను. అఖిలభారత కిసాన్ సభలోను కమ్యూనిస్టులు చేస్తున్న "చిన్న తప్పులపై" కేంద్ర కమిటీ చర్చిస్తుంటుంది.

"రివిజనిస్టుల మొండితనం" కారణంగా కిసాన్ సభ చీలిపోయినప్పేనని ఆరోపించారు. ఎ.ఐ.టి.యు.సి.లో కమ్యూనిస్టులకు మెజారిటీ కలదనీ, పరిణామంగా మార్క్సిస్టుల ఆధీనంలో వున్న ట్రేడ్ యూనియన్లకు సార్వత్రికమైనన్ని అడ్డంకులు కలిగిస్తున్నారనీ ఆరోపించారు.

మార్క్సిస్టుపార్టీ ఆధీనంలోగల యూనియన్లు వున్నచోట్ల కమ్యూనిస్టులు చిన్న యూనియన్లను వెలివేస్తున్నారని సుందరయ్య ఆరోపించారు. ఎ. ఐ. టి. యు. సి. కమ్యూనిస్టుల ఆధీనంలోవున్నందువల్ల తమ చిన్న యూనియన్లను ఎ. ఐ. టి. యు. సి.కి అనుబంధింపచేస్తూ, మార్క్సిస్టు పార్టీ యూనియన్ల అనుబంధాన్ని రద్దుపరుస్తున్నారనికూడా ఆరోపించారు.

అయినప్పటికీ తాము ఎ. ఐ. టి. యు. సి. నుండి విడిపోవడంలేదనీ, "తప్పుల పద్దతులద్వారానో, పరిణామాల పద్దతుల ద్వారానో" కమ్యూనిస్టువార్టీ ఆధీనసంఘాల సంఖ్య హెచ్చుగా వుందనీఆరోపించారు.

కిసాన్ సభలో ఉభయ పార్టీలమధ్య బహుళత అవకాశం లేదని వివరించారు. కేంద్ర కిసాన్ కౌన్సిల్ ఆదేశాలను కమ్యూనిస్టులు ఎప్పుడూ భంగపరచు చేయడమే లేదని ఆరోపించారు.

వచ్చిన బెంగాల్ మంత్రివర్గాన్ని కూలద్రోయడానికి యిటీవల జరిగిన పరిణామాలపై తమ కేంద్ర కమిటీ ప్రత్యేకంగా చర్చిస్తుందని అన్నారు. ఈ విధంగా జరుగుతున్న కుట్రలకు వ్యతిరేకంగా దేశవ్యాప్త ఉద్యమం నడవవలసిందిగా పొలిట్‌బ్యూరో సమావేశంలోగడ విజ్ఞప్తి చేసిందని అన్నారు. పొలిట్‌బ్యూరో నిర్ణయాలను కేంద్ర కమిటీకి తెలియచేస్తామనీ, మంత్రివర్గ రద్దుకు కార్యక్రమాన్ని రూపొందిస్తామనీ చెప్పారు.

బెంగాల్ పరిణామం ఒకటి కాదనీ, కేరళ పరిస్థితులను కూడా చర్చిస్తామనీ. వచ్చిన బెంగాల్ మంత్రివర్గ ఎరిస్థితికంటె, కేరళ మంత్రివర్గ ఎరిస్థితి ఎట్టిదంగా వున్నట్లు పోలిట్‌బ్యూరోకు సమాచారం అందిందనీ అన్నారు.

సమావేశానికి 36 మందిలోను 28 గురు సభ్యులు హాజరవుతున్నారనీ, శ్రీ యు తు ఇ ప్ర మోద్ దాస్ గుప్తా, జనవవున్నయ్య, ఎస్తుతం రుమేనియాలో వున్నారనీ చెప్పారు.

ఫ్రాన్సునేతల కొరాలి రాకెట్టును ప్రయోగించిందని బోర్డాయాక్స్ వార్త.

"ఎంతకాలం సాగుతుందీ దగా?"

ఎ. ఐ. సి. సి. లో పలువురి సూటిప్రశ్న

జబల్‌పూర్, అక్టోబర్ 28

ద్యాంకులు జాతీయం చేయాలనీ, రాజభరణాలు రద్దుచేయాలని కేంద్ర విద్యాశాఖ స్టేట్ మంత్రి శ్రీ భగవత్‌జాఅజాద్ ప్రభృతులు నేడు ఎ. ఐ. సి. సి. లో జరుగుతున్న చర్చలో పాల్గొంటూ డిమాండ్ చేశారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు.

దశసూత్ర పథకం పూర్తిగా అమలు పరచబడుతుందన్న ప్రధాని ఇందిరాగాంధీ ప్రకటన నాకు హర్షం కలిగించింది. అయితే కొంతమంది ఇతరన్నే హేతులు చెబుతున్న విషయాలు ఆర్థం చేసుకుంటే ఆ విశ్వాసం సడలిపోతున్నది. ప్రజాతంత్ర సూత్రాలు గుర్తించామని ప్రభుత్వం చెబుతున్నది. మరి యెలాంటి మినహాయింపులు లేకుండా దశ సూత్రాలను అమోదించడానికి. ద్యాంకులను జాతీయం చేయడానికి యెందుకు అంగీకరించరు.

1975.76 నాటికి కనీస అవసరాలను తీర్చడం సాధ్యంగాదని కొంతమంది పెద్దలు చెప్పడం చాలావిచిత్రంగా వుంది. 20 సంవత్సరాల, క్రితంస్వాతంత్ర్యం వచ్చింది. ఇన్నాళ్లూ కాంగ్రెస్ పాలన ఎలగబెట్టింది. ఇంకా కనీస అవసరాలగురించి మాట్లాడడం చాలా దయనీయమైన విషయం.

ఇన్ని సంవత్సరాలుగా మనం ప్రజలకు, కూడు, గుడ్డ, రక్షణ, విద్య, ఉద్యోగం ఇస్తామని చెప్పాం. దశసూత్ర పథకాన్ని అమలు పరచడానికి వనరులు గావాలి. ఎక్కడనుంచి సంపాయించాలి. అధికంగా ఎన్నులు చెల్లించడానికి గుత్త పెట్టుబడిదారులు, బడా పెట్టుబడిదారులు అంగీకరించరు. ద్రవ్యోల్బణం సంభవిస్తుందేమోనన్న భయం వల్ల అధికంగా కరెన్సీ నోట్లను అచ్చువేయలేము. అమెరికా సహాయం మనకు అక్కరలేదు. వారి సహాయం తీసుకుంటే వియత్నాంలో వాళ్ళను బలపరిచినట్లే అవుతుంది. ఇంక ఒకటే మార్గం వుంది. అదేమంటే ద్యాంకుల జాతీయకరణే.

ద్యాంకు యజమానులవల్ల దేశానికి లాభం కలిగిందని అంటున్నారు. ఏమిటి లాభం. 214 కోట్ల పెట్టుబడిపెట్టి ఒక్క సంవత్సరంలో 110 కోట్ల రూపాయల లాభించారు.

ద్యాంకులను జాతీయం చేయాలని ఇటీవల నలుగురు ఆర్థిక ప్రవీణులు సూచించిన విషయాన్ని ప్రస్తావిస్తూ యిలా అన్నారు:

"మేము చెప్పే యీ క్రింది సిఫారసు ఎవరైనాకాదనడానికి సాహసించగలరా, ఈ ఆర్థిక ప్రవీణులు కమ్యూనిస్టులు కాదు. రాజకీయ వాదులు కాదు. పార్టీకు చెందినవారు కాదు.

పాతరాజులు గుర్తుంచుకోండి!

మనకు అంగీకారం కానిది యేదైనా చేస్తే మొన్న ఫిబవరిలో యేం చేసారో తిరిగి ప్రజలు అదే చేయగలరు.

ప్రజలకిచ్చిన వాగ్దానాల సంగతేమిటి

రాజభరణాలు రద్దు చేయాలని అజాద్ డిమాండ్ చేస్తూ యిలా అన్నారు.

"మాజీరాజులకు వాగ్దానాలు చేశాయని కొంతమంది పెద్దలు అంటున్నారు. మరి ప్రజలకు యిచ్చిన వాగ్దానాలేమిటి. ఇవన్నీ మనకు గుర్తురావా? రాజులకు చేసినవే గుర్తువస్తాయా?

ధారియా విమర్శ

కాంగ్రెస్ చేసిన వాగ్దానాలను అమలు పరచాలి. జాతిని ఉద్ధరించడానికి ద్యాంకుల జాతీయం చేస్తామని కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల ప్రణాళికలో ప్రజలకు వాగ్దానం చేసింది. ఈ వాగ్దానం - వాగ్దానంగానే మిగిలిపోయింది. గుత్త పెట్టుబడుదారులను నాశనం చేస్తామని కాంగ్రెస్ వాగ్దానం చేసింది. అయితే తేరిందేమిటి. ఇవిలాంకా పెరిగిపోయాయి. పెరుగుతున్నాయి. అందువల్ల ద్యాంకులను జాతీయం చేయకతప్పదు.

యెన్నాళ్ళిదగా?

పశ్చిమ బెంగాల్‌కు చెందిన శ్రీ కె. కె. దత్తర్జీ ప్రసంగిస్తూ ద్యాంకులపై సామాజిక అజమాయిషీ అన్నదిపెద్దదగాతప్ప యింకేమీ కాదని అన్నాడు." ఈ మోసం సాంఘిక న్యాయం చేకూర్చలేదు. కాంగ్రెసుపార్టీ యెన్నాళ్ళు ప్రజలను మోసం చేయగలదా." అని అన్నాడు.

ఈ పథకం వృధాకాక తప్పదని మాలవీయా

సామాజిక అజమాయిషీ అన్న పథకం వృధాకాక తప్పదని మాజీ కేంద్ర మంత్రి మాలవీయా హెచ్చరించారు. ఇందులో స్వార్థపరవర్గాలకు సాంఘిక ప్రయోజనం ఆశించేవారికి మధ్యవున్న మౌలికసంఘర్షణ వున్నదని అన్నాడు.

హనుమంతయ్య డిమాండ్

రాజకుటాలు, నీతిబాహ్యమూ, అన్యాయమూ, రాజ్యాంగ విరుద్ధమూ అని శ్రీ కె. హనుమంతయ్య అన్నాడు. వాటిని వెంటనే రద్దుచేయాలని డిమాండ్ చేశారు.

సమావేశం వాయిదా

దశసూత్రపథకం అమలుపై జరిగిన చర్చకు శ్రీమతి ఇందిరాగాంధి సమాధానం యిచ్చిన తర్వాత సమావేశం రేపు 9.30 గంటలకు వాయిదా పడింది.

తిరువనంతపురం, అక్టోబరు 27

విద్యార్థులపై మోపబడిన కేసులను, ఆర్డినెన్సులను ఉపసంహరించుకున్నట్లు నేడు కేరళ ఎడుతత్వం అధికార ప్రకటన చేసింది. కిరిలోవార్, కొత్త బంగాళా కేసులు మినహా మిగతా కేసులన్నీ ఉపసంహరించబడతాయని ప్రభుత్వప్రకటన తెలియజేసింది.

జాతీయకరణకు ప్రతిగా స్వార్థపర వర్గాల యుద్ధం

కాంగ్రెస్‌లోని ఒకవర్గానికి కూడా ఇందులో భాగం కలదని అఖిలభారత భీమా ఉద్యోగుల సంఘం విమర్శ

జబల్‌పూర్, అక్టోబరు 28

అధికార కాంగ్రెస్‌పార్టీలోని ఒక వర్గంతో సహా దేశంలోని స్వార్థపరవర్గాలు కేవలం తమ వ్యక్తిగత, రాజకీయ ప్రయోజనాల దృష్ట్యానే జాతీయకరణకు వ్యతిరేకంగా యుద్ధాన్ని సాగిస్తున్నవని అఖిల భారత భీమా ఉద్యోగుల అసోసియేషన్ విమర్శించింది.

సాధారణ భీమా పరిశ్రమను మొత్తంగా జాతీయం చేయాలన్న తమ డిమాండును పునరుద్ఘాటించింది.

సాధారణ భీమాను ప్రభుత్వమే నిర్వహించి దాని ద్వారా లభ్యమయ్యే వనరులను జాతీయ నిర్మాణ కార్యక్రమాలకు వినియోగించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరింది

జబల్‌పూర్‌లోని ఈ అసోసియేషన్ బృందం నుండి నేడు విడుదలచేసిన ఎత్తికా ప్రకటనలో పై అంశాలు పేర్కొనబడ్డాయి.

ఈపరిశ్రమను సక్రమమైన మార్గంలో నిర్వహిస్తే సాలీనా రు. 15 కోట్లకు పైగా లాభం వస్తుందని ఆ ప్రకటన తెలిపింది.

సుఖాడియాకు గుండెపోటు

జబల్‌పూర్, అక్టోబరు 28

రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ మోహన్‌లాల్ సుఖాడియాకు గత రాత్రి స్వల్పంగా గుండెపోటు వచ్చింది. శ్రీ సుఖాడియాకు గుండెపోటు రావడం ఇది రెండవసారి

ఆయనను పరీక్షించిన డాక్టర్లు ఆయనతో పాటు శ్రీ గోవిందదాసు భవనంలోనే ఉన్నారు.

ఉత్తర వియత్నాంపై అమెరికా పాశవిక చర్యలు

హోచ్‌మిన్ హెచ్చరిక

హాంకాంగ్, అక్టోబరు 28

అమెరికా దురాక్రమణదారులు అధికంగా యెన్నో నేరాలు చేస్తారో వియత్నాం ప్రజలు అంత దృఢతరంతో పోరాడగలరని ఉత్తర వియత్నాం అధ్యక్షుడు హోచిమిన్ హెచ్చరించారు.

పౌర నివాసాలపై బాంబు దాడులు చేస్తున్న 30 అమెరికా విమానాలను ధ్వంసం చేసిన సందర్భంగా ఉత్తర వియత్నాం ప్రజలకు శుభ సందేశం పంపిస్తూ ఈ విషయం చెప్పారని ఉత్తర వియత్నాం వార్తాసంస్థ ప్రకటించింది.

గత నాలుగురోజుల్లో 30 అమెరికా విమానాలను కూల్చివేసిన విషయం విశాలాంధ్ర పాఠకులకు సుపరిచితమే.

అమెరికా దురాక్రమణదారులు ఎన్నో క్రూరకార్యాలు చేస్తున్నారని హోచిమిన్ అన్నాడు.

నాలుగు అమెరికా విమానాల ధ్వంసం

ఈరోజు ఉత్తరవియత్నాం 4 అమెరికా విమానాలను కూల్చివేసినట్లు హనోయ్‌రేడియో ప్రకటించింది. అనేకమంది పైలట్లను నట్టు కొన్నట్లు తెలిపింది.

కైరోలో నేపాల్ రాజు

కైరో, అక్టోబరు 27

ఈజిప్టులో పర్యటించేందుకు నేపాల్ రాజదంపతులు శ్రీ మహేంద్ర, శ్రీమతి రత్న నేడిక్కడికి వచ్చారు.

రేపు ఆధ్యక్షులు నాజర్‌ను మహేంద్ర కలుసుకుంటారు.

నాగా విద్రోహ చర్య ఉధృతం

మణిపూర్ సబ్ డివిజన్‌లో

ఇంఫాల్, అక్టోబర్, 28

మణిపూర్‌లోని ఉఖ్రుల్, మాహ్రామెంగ్‌లాంగ్ సబ్ డివిజన్‌లో సాయుధ విద్రోహ నాగాలు తమ కార్యకలాపాలను ఉధృతం చేస్తున్నారని యిక్కడ నేడు అందిన సమాచారం ద్వారా తెలుస్తున్నది.

కమిషనర్‌గా చెప్పుకొంటున్న సాంగ్ పాంగ్ అధ్యక్షతక్రింద ఇటీవల ఉఖ్రుల్‌సబ్ డివిజన్‌లో తొల్లాయువద్ద నాగా విద్రోహుల సమావేశం జరిగింది. వారి సాయుధ క్యాంపులను బలోపేతం చేయాలని విశ్వసించారని తెలుస్తున్నది. ఒక్కొక్క క్యాంప్‌లో 50 మంది సాయుధులగల నాలుగు నాగా క్యాంపులను ఉఖ్రుల్ కలాయి సబ్‌డివిజన్‌లో యేర్పాటు చేశారు. ఇంకా యితరచోట్లగూడా యిలాంటి క్యాంపులను యేర్పాటుచేస్తున్నారు.

ఎ. ఐ. సి. సి. లో ముర్రాజీ ఆంగ్ల ఉపన్యాసం

జబల్‌పూర్, అక్టోబరు 23

దశసూత్ర ప్రణాళికపై శ్రీ మూర్తి ఎ. ఐ. సి. సి. సమావేశంలో ఆంగ్లంలో ఉపన్యసించారు.

అంతకుపూర్వం యీ విషయం పైనే శ్రీమతి ఇందిరాగాంధి హిందీలో మాట్లాడారు. హిందీరాని సభ్యుల సౌకర్యార్థం తాను ఆంగ్లంలో మాట్లాడుతున్నానని శ్రీ మూర్తి తెల్పారు.

హర్యాన మంత్రి రాజీనామా వార్త ఖండన

ముఖ్యమంత్రి ప్రకటన

చండీఘర్ అక్టోబరు 28

సంయుక్త విధాయక్‌దళ్ మంత్రులందరూ రాజీనామాలను సమర్పించారని శ్రీ ప్రతాప్‌సింగ్‌దౌల్తా నేటి ఉదయం చేసిన ప్రకటన పూర్తిగా ఆధార రహితం అని ముఖ్యమంత్రి శ్రీ రావు బీరేంద్రసింగ్ నేటి రాత్రి చెప్పారు.

మంత్రివర్గ విస్తరణ అనే ప్రశ్నగాని, పునర్నిర్మాణం అనే సమస్యగాని లేదని ఆయన పత్రికా విలేకరులతో చెప్పారు.

"హరియాణా పూర్తివిశ్వాసం వున్నంత వరకు ఆసలు రాజీనామా సమర్పణ అన్న ప్రశ్న ఉత్పన్నం కాదు నాకు సంయుక్త విధాయక్ దళ్ మద్దతు వున్నది. రీత్యా. ప్రభుత్వ స్థిరత్వం రీత్యాను ప్రస్తుతం పత్రికా వారిని మంత్రివర్గంలో చేర్చుకోనేది లేదు" అని చెప్పారు.

భయాందోళనలు సృష్టించేందుకై రాజీనామాల కథ వ్యాపింప చేయబడినట్లు కనిపిస్తున్నదన్నాడు.

కాంగ్రెస్‌నాయకుల డిమాండ్

రాష్ట్ర శాసనసభ్యుల మెజారిటీ లేని సంయుక్త విధాయక్‌దళ్‌ను రాజీనామా చేయవలసిందిగా ముఖ్యమంత్రిని కోరాలని తాము నేడు గవర్నర్ శ్రీ వి. యన్. చక్రవర్తికి విజ్ఞప్తి చేశామని హర్యానా కాంగ్రెస్ నాయకులు ప్రదీప్‌లాల్ బందరప్పారు.

81 స్థానాలగల రాష్ట్ర శాసనసభ్యులు హర్యానా కాంగ్రెస్‌కు 45 మంది సభ్యులు మద్దతునిస్తున్నారని తాము గవర్నర్ తెలియజేశామని వారు గవర్నర్‌కు కలుసుకున్న అనంతరం పత్రికలవారితో చెప్పారు, రెండు స్థానాలు ఖాళీగా వున్నాయి.

తొలి వార్త

కర్నూల్, అక్టోబరు 28

హర్యానారాష్ట్ర సంయుక్త విధాయక్‌దళ్ మంత్రివర్గంలోని మంత్రులందరూ నేటి ఉదయం తమ పదవులకు రాజీనామాలు సమర్పించారని రాష్ట్ర అభివృద్ధిశాఖ మంత్రి శ్రీ ప్రతాప్‌సింగ్ దౌల్తా నేడిక్కడ చెప్పారు.

మంత్రివర్గాన్ని విస్తృతం చేయాలన్న ముఖ్యమంత్రిగారి సమ్మతిగా మంత్రులందరూ తమ రాజీనామాలను ముఖ్యమంత్రి శ్రీ రావుబీరేంద్ర సింగుకు సమర్పించారని ఆయన చెప్పారు.

గతరాత్రి చండీఘర్‌లో జరిగిన సంయుక్త విధాయక్ దళ్ సమావేశంలో ఈవిషయం చర్చించబడింది.

మంత్రివర్గం పడిపోకుండా వుండేందుకు కొత్త వారిని రాబట్టుటకు మంత్రివర్గ విస్తరణను ముఖ్య మంత్రి కోరారని శ్రీ దౌల్తా చెప్పారు.

ఇటీవల జనసంఘ సభ్యులు కొందరు ఐక్యసంఘటనకు ద్రోహంచేసి కాంగ్రెస్‌లో చేరిన విషయం విశాలాంధ్ర పాఠకులకు విదితమే.

ప్రస్తుతం వున్న మంత్రులు ఇరువురి స్థానాలే కొత్త వారిని చేర్చాలని ప్రతిపాదన వున్నదని దౌల్తా చెప్పారు.

ఉస్మానియా పరీక్షా విధానాల సంస్కరణ

ఉపసంఘ నియామకానికి వైస్‌ఛాన్సలర్‌కు అధికారం

హైదరాబాద్, అక్టోబరు 21

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ప్రస్తుతం వున్న పరీక్ష విధానాన్ని సంస్కరించడానికి, జనరల్ ఎడ్యుకేషన్‌ను రద్దు చేయడానికి గల అవకాశాలను పరిశీలించడానికి రెండు వెర్సిటీ ఉపసంఘాలను నియమించటానికి, విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు ఉస్మానియా విశ్వవిద్యాలయ అకడమిక్ కౌన్సిల్ అధికారమిచ్చింది.

నిన్న జరిగిన అకడమిక్ కౌన్సిల్‌సమావేశానికి ఉపాధ్యక్షుడు శ్రీ డి. యస్. రెడ్డి అధ్యక్షత వహించారు. రెండు ఉపసంఘాలను నియమించాలన్న తీర్మానాన్ని సాయంత్రం కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఏ. వి. రాజగోపాల్ ప్రవేశపెట్టారు.

బి. ఎ. బి. ఎస్సు బి. కామ్ డిగ్రీ కోర్సులలో పార్ట్ I (ఇంగ్లీషు. ఏదైనా రెండవభాష జనరల్ ఎడ్యుకేషనల్) పరీక్షలను రెండవ సంవత్సరాంతంలో జరపాలనీ గ్రూపుపరీక్షలలో పరీక్షలను మూడవసంవత్సరాంతంలో జరపాలనీ శ్రీరాజగోపాల్ మొదటి తీర్మానంలో వుంది.

రెండవ తీర్మానంలో జనరల్ ఎడ్యుకేషన్‌ను రద్దుచేయాలని వుంది. ఈ తీర్మానాన్ని ప్రిన్సిపాల్ శ్రీమతి శ్రీదేవి తీవ్రంగా వ్యతిరేకించారు.

ఈ సమస్యలను ఈ సంఘాలు వెంటనే విచారించి వచ్చే 1973 మార్చి పరీక్షలలో అమలు జరిపేందుకు వీలుగా తమ నివేదికలను వచ్చే ఎకడమిక్ కౌన్సిల్ సమావేశానికి నివేదించాలని కూడా ఈ సమావేశం కోరింది.

వియత్నాం యుద్ధాన్ని నిరసిస్తూ 'రక్తతర్పణం'

బాల్టిమోర్, అక్టోబరు 28

ఒకక్రైస్తవమతాధ్యక్షులతోసహా, నల్గురు వ్యక్తులు నేడు ఇక్కడ వున్న సైనిక రిక్రూట్‌మెంట్ ఆఫీసుకు వెళ్ళి, అక్కడ వున్న రికార్డులను తమ రక్తంతో తడిపి వేశారు.

వేయిమైళ్ళ దూరంలో వున్న వియత్నాంలో అమెరికన్ వియత్నామీయుల రక్తాన్ని వృథాగా ప్రవహింపచేయటానికి ఈ కార్యాలయాలు, రికార్డులు ఉపయోగపడుతున్నాయని సుస్పష్టం చేసేందుకు ఈ రికార్డులపై మా రక్తాన్నిచింతున్నాం" అని వారు ఒక ప్రకటనలో తెల్పారు.

ప్రభుత్వ ఆస్తిపాస్తులను, ప్రభుత్వ రికార్డులను పాడుచేశారని, సైన్యం రిక్రూట్‌మెంటు కార్యక్రమానికి బుద్ధిపూర్వకం అడ్డుతగిలారని ఆరోపిస్తూ ఆ నల్గురిని అమెరికా సి. ఐ. డి. శాఖ అధికారులు అరెస్టుచేశారు.

మరో 13 లక్షల టన్నుల ధాన్యం దిగుమతికి భారత్ యత్నం

న్యూఢిల్లీ, అక్టోబరు 28

ఈ యేడాది అంతంవరకు దేశ అవసరాలకోసం అమెరికా తదితర భారత సహాయక సంస్థ దేశాలనుండి మరో 13 లక్షల టన్నుల ఆహార ధాన్యాల దిగుమతికి భారత్ ప్రయత్నిస్తున్నదని తెలుస్తున్నది.

సి. యస్ 480 తదితర వాణిజ్య ఒప్పందాల క్రింద ఈ సంవత్సరం ఇంతవరకు 90 లక్షల టన్నుల ధాన్యాన్ని భారత్ దిగుమతి చేసుకున్నది.

భోపాల్‌లో జనసంఘ్ మంత్రుల సమావేశం

భోపాల్, అక్టోబరు 28

వివిధ కాంగ్రెసేతర రాష్ట్రాలకు చెందిన జనసంఘ్ మంత్రులు అక్కడ తమ సమావేశాన్ని ప్రారంభించి తమ పని తీరులు గురించి చర్చ ప్రారంభించారు. ఈ సమావేశం మూడురోజులపాటు జరుగుతుంది.

పభుత్వ వాణిజ్య సంస్థ ఎగుమతుల పెరుగుదల

న్యూఢిల్లీ, అక్టోబరు 28

1970-71 నాటికి ప్రభుత్వ వాణిజ్య కార్పొరేషన్ ఎగుమతులు రు. 90 కోట్లకు పైగా పెరగవలసని అనిస్తున్నామని కార్పొరేషన్ అధ్యక్షుడు శ్రీ వి. సి. పాటిల్ చెప్పాడు.

ప్రస్తుతం సంవత్సరంలో కార్పొరేషన్ ఎగుమతులు రు. 45 కోట్లని ఆయన నేడు పత్రికల వారికి చెప్పాడు.

అనేక దేశాల్లో అత్యధిక సరకులను గురించి కార్పొరేషన్ ప్రచారం చేస్తున్నదని, 1968-67లో 60 దేశాలతో 108 రకాల సరకులతో వాణిజ్యం జరిపిందని అన్నాడు.

రూపాయి మారకపు విలువపు ఒప్పందాల ప్రకారం తూర్పు యూరప్ దేశాలతో కార్పొరేషన్ ప్రాథమిక ఎగుమతులు జరుగుతున్నదని, పురోగమించిన నైపుణ్యంగల పరిశ్రమను నిర్మించేందుకు ఇది సహాయపడిందని ఆయన చెప్పారు.

కార్పొరేషన్ ఎగుమతులు 1965.66 లో క్రమేపీ రు. 3.8 కోట్లనుండి రు. 13.1 కోట్లకు, 1966.67 లో రు. 30.99 కోట్లకు పెరిగాయని శ్రీ పాటిల్ వివరించాడు.

ప్రైవేటు బ్యాంకులకు శ్రీ ముర్రాజీ వకాల్తా

వ్యవసాయరంగాభివృద్ధికి అవి కృషిచేసినవని వాదన

జబల్‌పూర్, అక్టోబరు 21

దేశంలోని ప్రయివేటు బ్యాంకులు వ్యవసాయ రంగానికి ఏమీ సహాయం చేయలేదన్న వాదన తప్పు అని శ్రీ మూర్తిగారేనేడు ఎ. ఐ. సి. సి. సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు.

దళారీకారం ప్రయివేటు బ్యాంకుల యజమానులు ప్రభుత్వ బ్యాంకులలో 25 నుండి 30 రాతంవరకూ తమ డబ్బును విలువ చేస్తున్నారనీ. అది వ్యవసాయ రంగానికి ప్రయత్నం విరామోన్నదనీ శ్రీ మూర్తి అన్నారు.

ప్రభుత్వ యాజమాన్యంలోవున్న 'స్టేట్' బ్యాంకు కూడా ఇంతవరకు ఇతర ప్రైవేటు బ్యాంకుల వలెనే పనిచేస్తున్నదనీ, ఇకముందు ఇతర బ్యాంకులకు నిర్దిష్టమైన ఆదేశాలిచ్చే విధంగా స్టేట్ బ్యాంకును తీర్చిదిద్దాలనీ ఆయన అన్నారు.

వలసపరిగల కొందరు వ్యక్తులకో, లేక పెద్దపెట్టుబడులకో మాత్రమే ప్రయివేటు బ్యాంకులవల్ల సౌకర్యం కలుగుతుంది. ఎక్కువ తంపెట్టిన అన్ని అభివృద్ధికర కార్యాలయా అనుగుణంగా వుండేలా. ప్రయివేటు బ్యాంకులపై సామాజిక అజమాయిషీ అన్నది వుండుందర ఆయన అన్నారు.

ప్రయివేటు బ్యాంకులు ఇంతవరకు తన డబ్బును కావలసినంత సుస్థిరత లాభం అన్న విధానాలమీద వడసినవి, ఇకముందు అలా జరగదనీ శ్రీ మూర్తి అన్నారు.

అయితే బ్యాంకుల కొంతమంది స్వార్థపర వర్గాల చేతిలో వున్నట్లు ఆయన వస్తున్నారు. బ్యాంకుల అజమాయిషీ. ఏ కొద్దిమంది చేతులలోనే వుండకుండా ఒక్క దళ్లం చేయాలని కూడా ఆయన అన్నారు ప్రయివేటు బ్యాంకు అధ్యక్షుడుగా తన ఇష్టం వచ్చినవ్యక్తిని మాత్రమే వుంచే అధికారం రిజర్వు బ్యాంకుకు ఇవ్వాలనికూడా ఆయన అన్నారు. బ్యాంకు డైరెక్టర్లుగా పారిశ్రామిక, వ్యవసాయ, విస్తృతరహ పరిశ్రమల, సహకార, ఆర్థికవేత్తల రంగాలనిపుణులు నియమించబడాలని ఆయన అన్నారు.

బ్యాంకులమీద 'సామాజిక అజమాయిషీ' అన్న తన విధానం విఫలమైతే బ్యాంకుల జాతీయకరణ గురించి తాను అడుగుట ఎటువంటి ఆత్యంతరమూ పెట్టకోనని శ్రీ మూర్తి చేశాయి అన్నారు.

జీవితభీమా జాతీయం చేసినప్పుడే జాతీయకరణను సూత్రప్రాయంగా గుర్తించినట్లు అయినట్లేనని అయన అన్నారు.

అయితే 'సామాజిక అజమాయిషీ' అన్నది జాతీయకరణ విధానంకన్న ఎక్కువగా ప్రజలను సంతృప్తులను చేస్తుందని ఆయన వాదించారు.

సామాజిక అజమాయిషీ అన్న విధానం పనిచేయడం వాగేడుకు వీలుగా రిజర్వు బ్యాంకు స్టేట్‌బ్యాంకువిధానాలలో మార్పులను తీసుకువచ్చేందుకు తగినట్లు చేయడం ద్వారాను. ఇతర పద్ధతుల ద్వారాను ప్రయత్నం చేయబడుతుందని కూడా శ్రీ మూర్తి అన్నారు.

అయితే బ్యాంకుల కొంతమంది స్వార్థపర వర్గాల చేతిలో వున్నట్లు ఆయన వస్తున్నారు. బ్యాంకుల అజమాయిషీ. ఏ కొద్దిమంది చేతులలోనే వుండకుండా ఒక్క దళ్లం చేయాలని కూడా ఆయన అన్నారు ప్రయివేటు బ్యాంకు అధ్యక్షుడుగా తన ఇష్టం వచ్చినవ్యక్తిని మాత్రమే వుంచే అధికారం రిజర్వు బ్యాంకుకు ఇవ్వాలనికూడా ఆయన అన్నారు. బ్యాంకు డైరెక్టర్లుగా పారిశ్రామిక, వ్యవసాయ, విస్తృతరహ పరిశ్రమల, సహకార, ఆర్థికవేత్తల రంగాలనిపుణులు నియమించబడాలని ఆయన అన్నారు.

బ్యాంకులమీద 'సామాజిక అజమాయిషీ' అన్న తన విధానం విఫలమైతే బ్యాంకుల జాతీయకరణ గురించి తాను అడుగుట ఎటువంటి ఆత్యంతరమూ పెట్టకోనని శ్రీ మూర్తి చేశాయి అన్నారు.

జీవితభీమా జాతీయం చేసినప్పుడే జాతీయకరణను సూత్రప్రాయంగా గుర్తించినట్లు అయినట్లేనని అయన అన్నారు.

అయితే 'సామాజిక అజమాయిషీ' అన్నది జాతీయకరణ విధానంకన్న ఎక్కువగా ప్రజలను సంతృప్తులను చేస్తుందని ఆయన వాదించారు.

సామాజిక అజమాయిషీ అన్న విధానం పనిచేయడం వాగేడుకు వీలుగా రిజర్వు బ్యాంకు స్టేట్‌బ్యాంకువిధానాలలో మార్పులను తీసుకువచ్చేందుకు తగినట్లు చేయడం ద్వారాను. ఇతర పద్ధతుల ద్వారాను ప్రయత్నం చేయబడుతుందని కూడా శ్రీ మూర్తి అన్నారు.

హైద్రాబాద్‌లో 2 వేలమంది కార్మికుల ప్రదర్శన:

సింగరేణి గని కార్మిక సమ్మె

రేడియో

మంగళవారం అక్టోబరు 31
శక 1889 ★ కార్తీక 9

విజయవాడ

357.1 మీ. (840 కిలోసై.)

ఉదయం 6.00 వందేమాతరం. సుప్రభాతం. ప్రసారవిశేషాలు: 6.10 భక్తిరంజని: 6.40 అం. వా: 6.45 సూక్తి ముక్తావళి: 6.50 బజారుధరలు: 6.55 సర్దార్ పటేల్ ప్రసంగములు నుండి కొన్ని ముక్తాలు: 7.00 తె. వా: 7.15 పుస్తకాలపై - ఆర్. కృష్ణమూర్తి. వీణ: 7.45 సంగీత శిక్షణ - జానియర్లకు: 8.00 అం. వా: 8.15 హిం. వా: 8.30 అరుంధతీ పర్యాన్ - గాత్రం: 9.00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కార్మికుల కార్యక్రమం: 1.00 వనితావాణి: 1.30 అం. వా: 1.40 హిం. వా: 1.50 తె. వా: 2.00 వాతావరణ సూచన - ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.30 స్థానిక ప్రకటనలు 5.35 లలిత సంగీతం: 6.00 అం. వా: 6.05 ప్రాం. వా: 6.15 వాద్య బృందము. 6.25 ప్రకటింపబడును: 6.30 పంట సేకరణ. 7.00 తె. వా: 7.15 సమస్య భారతం - వల్లభాయ్ పటేల్ ప్రసంగం. 7.30 వార్తావాహిని: 7.45 చిత్ర తరంగిణి: 8.00 ఉత్తరాలకు జవాబులు: 8.15 యోగవాసిష్ఠ పరమము: 8.30 న్యూస్ రీల్: 8.40 ప్రాంతీయ సంగీత్ సంగీత్. 9.00 అం. వా: 9.15 ధ్వని నుండి రీలు: 9.30 వోల్గెట వెంకటేశ్వర్లు - గాత్రం: 10.30 అం. వా: 10.35 జన గణ మన - ప్రసారి సమాప్తి.

హైదరాబాద్ - (ఎ)

405.4 మీ. (740 కిలోసై.)

ఉదయం: 6.00 వందేమాతరం. మంగళధ్వని - కార్యక్రమ వివరణ: 6.10 భక్తిరంజని: 6.40 అం. వా: 6.45 సూక్తి ముక్తావళి: 6.50 వాద్య గోష్ఠి: 7.00 తె. వా. 7.15 వి. రీలే: 7.45 సుగం సంగీత్: 8.00 అం. వా: 8.15 హిం. వా: 8.30 వి. రీలే: 9.00 వాతావరణసూచన - ప్రసారసమాప్తి

మధ్యాహ్నం: 12.30 కార్మికుల కార్యక్రమం: 1.00 వి.రీలే: 1.30 అం. వా: 1.40 చిత్రసీమ: 1.50 తె. వా: 2.00 వాతావరణ సూచన - తె. ఎస్. పక్కిరిస్వామి - వయోలిన్: 2.30 ప్రసారి సమాప్తి.

సాయంత్రం: 5.30 స్థానిక ప్రకటనలు 5.35 వి. రీలే: 6.00 అం. వా: 6.05 ప్రాం. వా: 6.15 ప్రాం. వా - ఉర్దూ: (హైదరాబాద్, కడపలు మాత్రమే) 6.25 ముఖ్య ప్రకటనలు: 6.30 గ్రామస్థుల రేడియో గోష్ఠి: 7.00 తె. వా: 7.15 వి. రీలే: 7.30 రేడియో వార్తావాహిని: 7.45 నవభారతము. సామాన్య పౌరుడు. భ్రాంతియాభిమానము ప్రసంగం: 7.55 ఏరాము సంగీతం: 8.00 మీకు కోరిన పాటలు: 8.30 న్యూస్ రీల్: 8.40 తె. ఎస్. పక్కిరిస్వామి - వయోలిన్: 9.00 అం. వా: 9.15 ధ్వనుండి రీలే: 9.30 వి. రీలే: 10.30 అం. వా. 10.35 హిం. వా: 10.40 వాతావరణ సూచన - జన గణ మన - ప్రసార సమాప్తి.

కడప

333.3 మీ. (900 కిలో సై.)

సాయం 5.30 నుండి రాత్రి 10.40 వరకు
శనివారములు మాత్రం
సాయం 5.30 నుండి రాత్రి 11.10 వరకు

విశాఖపట్నం

322.6 మీ. (930 కిలో సై.)

సాయం 5.30 నుండి రాత్రి 10.40 వరకు

హైదరాబాద్ - (బి)

283 మీ. (1060 కిలో సై.)

మధ్యాహ్నం: 2.00 రవళకంఠర్. సినిమా: 2.10 తె. వా: 2.20 కన్నడ పాటలు: 2.30 తీరం కార్యక్రమం - హిందీ: 3.00 సమాప్తి

రాత్రి 8.00 మరాటీ కోరికలు: 8.30 అంబాదాస్ అప్టే - అయిల్: 9.15 తె. వా: 9.30 ఉర్దూలో కార్యక్రమము: 10.00 జన గణ మన - ప్రసార సమాప్తి.

మద్రాసు - (బి)

411.3 మీ. (1420 కిలో సై.)

ఉదయం: 6.27 వందేమాతరం. మంగళ గానం: 6.30 నేటి కార్యక్రమ వివరణ: 6.40 అం. వా: 6.45 సంగీత వాద్యం: 7.00 తె. వా: 7.15 సంగీత సంధి, 7.30 వాద్యసంగీతం: 8.00 అం. వా: 8.15 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11.55 ప్రాంతీయ తెలుగు వార్తలు: 1.00 ఆంగ్లమున: 1.30 అం. వా 1.40 హిం. వా 1.50 తె. వా: 2.10 ప్రసార సమాప్తి.

(211.3 మీ (1420 కిలోసై)
సాయం 5.30 నుండి 6.05 వరకు)
(60.98 మీటర్లపై గూడా)

సాయంత్రము: 5.30 ఆంగ్లం: 6.00 అం. వా: 6.05 ప్రాంతీయ తెలుగు వార్తలు: 6.30 సామాన్యుని సమస్యలు - దడలు పెరుగుదల ప్రసంగం: 6.45 జానపద గేయాలు: 7.00 తె. వా: 7.15 సంగీత సంధి: 7.30 చిత్రగానం: 8.00 గాత్రసంగీతం: 8.30 న్యూస్ రీల్: 8.45 మెట్టపై: 9.00 అం. వా 9.15 రీల్లు నుండి రీలు: 9.30 పాశ్చాత్య సంగీతం: 10.30 అం. వా: 10.35 వాతావరణ సూచన. జన గణ మన ప్రసార సమాప్తి.

దులీప్ క్రికెట్ ఫైనల్సు పోటీ

పడమర మండలం 3 వికెట్లు నష్టానికి 304 పరుగులు

కంట్రాక్టర్, వాడేకర్ సెంచరీలు

బొంబాయి, అక్టోబరు 28

ఇక్కడి బార్బరన్ స్టేడియంలో ఈ రోజు ప్రారంభమైన దులీప్ ట్రోఫీ క్రికెట్ ఫైనల్సులో ఈ రోజు ఆట అలరయ్య సమయానికి పడమర మండలం 3 వికెట్ల నష్టానికి 304 పరుగులు సాధించింది. వాడేకర్, కంట్రాక్టర్ ఇద్దరూ సెంచరీలు చేశారు.

దక్షిణ మండల జట్టులోని భారత ఓపెన్ స్పిన్ బౌలరు చంద్రశేఖర్, ప్రస్తుతం పడమర మండల బ్యాటింగును సమర్థవంతంగా బేధించలేకపోయాడు. మీడియం పేస్ బౌలరు వెంకటరామన్ కూడా వారికి ఏమీ చేయలేకపోయాడు.

నరేడాయి, కంట్రాక్టర్లు కలిసి మొదటి వికెట్‌కు 116 పరుగులను సాధించిన తరువాత నరేడాయి (55 పరుగులలో) ఎల్.బి.డబ్ల్యూ అయ్యాడు. తరువాతవచ్చిన వాడేకర్ అతి ప్రతిభావంతంగా బాటింగుప్రారంభించాడు వాడేకర్ దక్షిణమండలబౌలర్లు ప్రతిభావంతుడు ప్రతిభావంతంగా "బాట్" చేశాడు. ఇతను తన 116 పరుగులలోనూ 16 బౌండరీలు, 1 సిక్సరు చేశాడు. కంట్రాక్టర్‌తో కలసి ఇతను రెండవ వికెట్‌కు 179 పరుగులు సాధించి, రెండవ వికెట్‌కు రికార్డు స్థాపించాడు. వీరిద్దరూ 197 నిమిషాలలోనే ఈ 179 పరుగులను సాధించారు

కంట్రాక్టర్, నరేడాయిలు మొదట వికెట్‌కు 116 పరుగులను 150 నిముషాలలో సాధించారు. కంట్రాక్టరు 330 నిముషాలలో 109 పరుగులు సాధించి అవుటు కాలేదు.

దక్షిణ మండల బౌలర్లలో చంద్రశేఖర్ 13 వోవర్లలో 51 పరుగులు ఇచ్చి 1 వికెట్, ప్రసన్న 22 వోవర్లలో 55 పరుగులు ఇచ్చి 1 వికెట్ తీసుకున్నారు.

జూనియర్ ఇంటర్ రైల్వే పోటీలు

5 కొత్త రికార్డుల స్థాపన

కలకత్తా అక్టోబరు 28

నిన్న ఇక్కడ ముగిసిన ఇంటర్ రైల్వే జూనియర్ వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో 5 కొత్త రికార్డులు స్థాపించబడ్డాయి

ఉత్తర రైల్వేకు చెందిన శ్రీ హెచ్. డి. శర్మ మిడిల్ వెయిట్‌లో 125 కిలోల బెర్బెల్‌లో 310 కిలోలు ఎత్తి రెండు కొత్త రికార్డులు స్థాపించాడు.

సెంట్రల్ రైల్వేకి చెందిన శ్రీ ఎస్. వి. కారండే లయిట్ హెవీ వెయిట్‌లో 100 కిలోలు, ప్రెస్‌లో 92.5 కిలోలు, స్నాచ్‌లో 310 కిలోలు ఎత్తి మూడు కొత్త రికార్డులను స్థాపించాడు.

అనిగడ్డ బాక్సర్ల క్లబ్బు

నవంబరు 1న ప్రారంభం

అవనిగడ్డ, అక్టోబరు 29.

నవంబరు 1న ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవ సందర్భంగా అవనిగడ్డ జిల్లా పరిషత్తు హయ్యర్ సెకండరీ స్కూలు అవరణలో అవనిగడ్డ బాక్సర్స్ క్లబ్బును కృష్ణాజిల్లా స్పోర్ట్స్ కౌన్సిల్ కార్యదర్శి శ్రీ యం. సత్యనారాయణగారు ప్రారంభోత్సవం జరుపుతారు

జిల్లా రిజిస్ట్రార్ ఉపాధ్యక్షులు శ్రీ మండలి వెంకట కృష్ణారావు, అవనిగడ్డ సమితి అధ్యక్షులు అన్నపరెడ్డి సత్యనారాయణగారు ఈ ఉత్సవంలో పాల్గొంటారు.

18 వ జాతీయ స్కూలు విద్యార్థుల పోటీలు

1968 జనవరి 3 నుండి 7 వరకు హైదరాబాదులో

హైదరాబాదు, అక్టోబరు 28

18 వ జాతీయ స్కూలు విద్యార్థుల పోటీలు 1968 జనవరి 3 నుండి 7 వరకు హైదరాబాదులో జరుగుతాయి. దేశంలోని అన్నిరాష్ట్రాలనుండి, కేంద్రపాలిత ప్రాంతాల నుండి విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొంటారు.

రాకీ బాక్సింగ్ వంటి బాక్సింగ్ బాక్సింగ్ జిమ్నాస్టిక్స్‌లో బాలురు బాక్సింగ్ బాక్సింగ్, ఇటలీ బాక్సింగ్ ఎథెటిక్స్, జిమ్నాస్టిక్స్‌లో బాలికలకు పోటీలు జరుగుతాయి.

ఇతర క్రీడావార్తలు

న్యూఢిల్లీ, అక్టోబరు 28

స్పెయిన్‌లోని బార్సిలోనాలో జరిగే అంతర్జాతీయ టేబుల్ టెన్నిస్ పోటీలకు పాల్గొనే నిమిత్తం రామనాథన్ కృష్ణన్ జయదేవ్ ముఖర్జీ, ప్రేమజిత్‌లాల్‌లతో కూడిన భారతజట్టు ఈ రోజు బార్సిలోనాకు ఇక్కడినుండి బయలుదేరి వెళ్ళింది.

* * *

గుంటూరు, అక్టోబరు 28

ఇక్కడ నవంబరు 3 నుండి ప్రారంభమయ్యే జాతీయ బిలియర్డ్స్ పోటీలలో పాల్గొనే నిమిత్తం ఇంతవరకు 64 టీములు తమ ఎంట్రీలను పంపాయి.

* * *

విజయవాడ, అక్టోబరు 28

ఇక్కడ జరుగుతున్న నగర వుటిల్ బాడ్మింటన్ పోటీలలో డాక్టర్ విజయచంద్ర కాకట్, ఏబీ డి. రోజారియోలు ఫైనల్సులో చేరుకున్నారు.

* * *

ఎర్నాకులం అక్టోబరు 28

ఎర్నాకులం పురపాలకసంఘ స్టేడియంలో కమ్యూనిస్టు మంత్రి శ్రీ టి. వి. థామస్ ఈరోజు కరుణస్థానం జరిపారు

* * *

న్యూఢిల్లీ, అక్టోబరు 28

19.873 అడుగుల ఎత్తుగల 'రోంతా' పర్వత శిఖరాన్ని అధిరోహించాలని ప్రయత్నిస్తున్న స్త్రీల పర్వతారోహక బృందం 18.500 అడుగుల ఎత్తున శిబిరం ఏర్పాటు చేసుకున్నట్లు ఈరోజు ఇక్కడకు వార్తలు వచ్చాయి.

* * *

అంటార్కిటికా, అక్టోబరు 28

అంటార్కిటికాలో వున్న హెర్మిట్ పర్వత శిఖరాన్ని అధిరోహించాలని ప్రయత్నిస్తున్న 8 మంది సభ్యులగల పురుషుల పర్వతారోహక బృందం 8,400 అడుగుల ఎత్తున శిబిరం ఏర్పాటు చేసుకున్నదని తెలియస్తున్నది. ఈ బృందానికి "ఎవరెస్టు విజేత" సర్ ఎడ్మండ్ హిల్లరీ నాయకత్వం వహిస్తున్నాడు.

నెల్లూరు, అక్టోబరు 28

నెల్లూరుజిల్లా క్రికెట్ సంఘం ఆధ్వర్యంలో సబ్జూనియర్ పోటీలు, అంతర్ జిల్లా పోటీలు, ఎట్టణ పాఠశాలల పోటీలు జరుగుతాయి. పట్టణ పోటీలు నిన్న ప్రారంభమయ్యాయి.

* * *

కలకత్తా, అక్టోబరు 28

1968 సంవత్సరం జనవరిలో బ్యాడ్మింటన్ జాతీయ పుట్‌బాల్ జట్టు భారతదేశంలో పర్యటిస్తుంది.

ఆసియా జూనియర్ టెన్నిస్

డబుల్సులో భారత్ పై హాంకాంగ్ గెలుపు

కౌలాలంపూర్, అక్టోబరు 28

ఇక్కడ జరుగుతున్న ఆసియా జూనియర్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్సు పైనల్సులో భారత జట్టును, హాంకాంగ్ 4.6 6.4, 6.1 సెట్లలో ఓడించి ఛాంపియన్ షిప్పును సాధించింది. భారత జట్టులో ఆసియా జూనియర్ సింగిల్స్ ఛాంపియన్ గేరల్‌మ్రాగ్, ప్రతిభ గేటీ అనాథ్ ఆనంద్ అమృతరాజ్ ఉన్నారు.

చోళ నేరంపై సచివాలయ బుర్రోతు అరెస్టు

తిరువనంతపురం అక్టోబరు 28

కేరళ సచివాలయంలో పెంచిన బంగారు పోలీసులు నేడు ఇక్కడ అరెస్టు చేశారు. సచివాలయంలో పని చేయుచున్న ఒక మహిళగుమాస్తా దుస్తుల నుండి బంగారు గొలుసు, దుద్దులు, దొంగిలించినందుకు యీ దుర్మార్గుడు పోలీసులకు చిక్కినట్లు తెలియచేశారు.

సచివాలయం జరుపుతున్న హోటల్ చెత్తకుండీలో గొలుసును, వత్తుకున్న కిర్రీదుకాణం యజమాని నుండి దుద్దును పోలీసులు వశపర్చుకొన్నారు.

డా. జకీర్ హుసేన్‌కు ఇరాన్ రాజు సందేశం

న్యూఢిల్లీ, అక్టోబర్ 28

డా. జకీర్‌హుసేన్ తనను సభినందిస్తూ పంపిన సందేశానికి తాను హృదయపూర్వక స్వాగతమిస్తూ నూతనంగా పట్టాభిషిక్తుడైన ఇరాన్ రాజు, రాష్ట్రపతి జకీర్ హుసేన్‌కు ఒక సందేశం పంపాడు. భారత ప్రజల శ్రేయస్సును ఆకాంక్షిస్తూ సందేశం పంపాడు.

వియత్నాంలో డానన్ పట్టణం దురాక్రమణకు బందీస్తూ ఉన్నాయని చెందిన ఇద్దరు అమెరికన్ విద్యార్థులు హైదరాబాదు అమెరికా సాంస్కృతిక కార్యాలయంలో ప్రతి రోజూ ప్రదర్శన జరుపుతున్నారు.

ఉన్నత శిక్షణకై డాక్టరు పి. సత్యనారాయణ డెన్మార్కు ప్రయాణం

హైదరాబాద్, అక్టోబరు 29

ఉస్మానియా వైద్యకళాశాలలో వైద్య విభాగంలో అసోసియేట్ ప్రొఫెసరుగాను, హైదరాబాద్ ఉస్మానియా ఆస్పత్రిలో స్పెషిషిస్టుగాను పనిచేస్తున్న డాక్టర్ పి. సత్యనారాయణ (యం.డి.) కార్డియాలజీలో ఉన్నత శిక్షణకై ప్రసంద ఆరోగ్యసంస్థ పోస్టుగ్రాడ్యుయేట్ హాస్పిటల్‌కు బయలుదేరి వెళుతున్నారు.

నిన్న సాయంత్రం ఆయన హైదరాబాద్ నుండి బొంబాయి మీదుగా డెన్మార్కు బయలుదేరి వెళ్ళారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిత్రులు, సహోద్యోగులు వీడ్కోలు సమావేశం క్రమంలో పాల్గొని వీడ్కోలు సూచించారు. (పి. వి)

భూమి లేని నిరుపేదల అరెస్టు

అడవి భూమి సాగుచేసుకోవటానికి ప్రయత్నించినందుకు

ఆదిలాబాద్ (ఆస్పా), అక్టోబరు 27

తమకు కాస్త భూములను, రక్షిత అడవి ప్రదేశాలను ఆక్రమించుకున్న 347 మంది భూములేని స్వజనాదివాసులను నిన్న ఉదయం ప్రభుత్వం అరెస్టుచేసింది.

తరువాత కలెక్టరు రు. 1500 బాండ్పైన ప్రతి ఒక్కరినుండి హామీ తీసుకొని విడుదల చేశారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో భూభౌతిక శాఖ

హైదరాబాదు అక్టోబర్ 28

భూ భౌతిక శాఖను కొత్తగా తెరవటమే శ్రేయస్కరమని ప్రవేశపెట్టబడుతున్న నేడు ఉస్మానియా విశ్వవిద్యాలయ సెనేటు తీర్మానించింది.

ఎటువంటి సెనేటు సభ్యులు సంగీత కళాశాల విషయం, చిత్రకళకు ప్రత్యేక శాఖను గూర్చి ఎత్తాలించారు

సెనేట్ అధ్యక్షులు డాక్టర్ డి. యస్ రెడ్డి సమాధానంగా ఆయా శాఖలను పెంచితే డబ్బు అనుమతిలేనిదే విశ్వవిద్యాలయంలో కొత్తగా శాఖలు సృష్టించడం జరుగదన్నారు.

భూభౌతికశాఖ 1967-68 సంవత్సరాల నుండి అమలులోకి వస్తాయి.

యునెస్కో భూ భౌతిక సలహాదారు యూనిసెఫ్ నిధిగా ఆ సంస్థ సహాయం పొందుటకు భూభౌతికశాఖ తెరవడం చాలా అవసరమని డా. డి యస్ రెడ్డి తెలిపారు.

సీట్లు రిజర్వేషన్‌లో జాప్యం నివారణ

రైల్వే అధికారుల నిర్ణయాలు

న్యూఢిల్లీ, అక్టోబరు 28

రైల్వే ప్రయాణీకుల సీట్ రిజర్వేషన్ పద్ధతులను సులభతరమవటకు రైల్వే బోర్డు నేడు ఆంగీకరించింది. నేడు ఇక్కడ సమావేశమైన భారతరాష్ట్ర అన్ని ప్రాంతాలరైల్వే అధికారులు సీట్ల రిజర్వేషన్‌లో జరుగుతున్న జాప్యాన్ని తొలగించుటకు నిశ్చయించుకున్నారు

రైల్వేటికెట్ ఇన్‌స్పెక్టర్లు, ప్రయాణీకుల మధ్య జరుగుతున్న అవకతవకలను సరిదిద్దుటకు అధికారులు ఆలోచించారు.

ధాన్య సేకరణ విధానానికి స్వస్తి

మధ్యప్రదేశ్ ప్రభుత్వ ప్రకటన

భోపాల్, అక్టోబర్ 27

కరువువల్ల గత రెండు సంవత్సరాల నుండి అమలులోవున్న ధాన్యసేకరణ విధానాన్ని మధ్యప్రదేశ్ ప్రభుత్వం నేడు విరమించుకుంది.

రాష్ట్ర ఆహారమంత్రి ఒక ప్రకటనలో మియ్యం మిశ్రమాలపై, పప్పులపై ఉన్న ఆంక్షలన్నీ తొలగించినట్లు ప్రకటించారు.

60 శాతం మియ్యం, 50 శాతం శెనగపప్పు పప్పులు మినహా మిగిలిన వాన్నీ ఆంక్షలన్నీ తొలగించినట్లు ప్రకటించారు.

విజయవాడ పౌరులకు

పండుగనాడు కూడా పస్తులేనా?

బియ్యం, చక్కెరలాంటి కంట్రోల్ సరుకులు దొరకనిస్థితి: పౌర సరఫరా అధికారుల నిర్లక్ష్యవైఖరి

[విశాలాంధ్ర విలేకరి]

విజయవాడ, అక్టోబరు 28

విజయవాడలో కంట్రోలు సరకుల పరిస్థితి మరింత కటువుగా తయారయింది. కనీసం దీపావళి పండుగకుకూడా కంట్రోలు ధరకు కంట్రోలు సరకులు లభ్యమయ్యే అవకాశం గోచరించడం లేదు. దీనంతటికీ జిల్లా సివిల్ సప్లయిశాఖ అధికార్ల పుణ్యమేనని స్పష్టంగా తెలుస్తున్నది

విజయవాడ ప్రజానీకానికి దసరా పండుగ సందర్భంలో కూడా బియ్యం, పంచదార, కిరసనాయిలు, రవ్వ, మైదా సరకులు లభ్యం కాలేదు అదే పరిస్థితి దీపావళి పండుగకుకూడా ఏర్పడే ప్రమాదం జరిగింది

దీపావళి పండుగకు 20 శాతం పంచదారను అదనంగా కేటాయించే ఏర్పాటు చేస్తామని అక్టోబరు 10 వ తేదీన రెవిన్యూ మంత్రి శ్రీ పి. వి. రాజు విజయవాడ వచ్చిన సందర్భంలో అధికారులు హామీ ఇచ్చినట్లు తెలియవచ్చింది. కాని ఇంతవరకు అదనపు కేటాయింపు రాకపోగా మామూలుగా ఇస్తున్న పంచదార కోటాలోనే కొంత కోత విధించటం తెలుస్తున్నది.

నవంబరు మొదటి వారంలోని కోటాను నవంబరు 1 వ తేదీన పంపిణీ చేయడానికి విజయవాడ సివిల్ సప్లయి అధికారులు ఆలోచిస్తున్నారు. ఒకవేళ ఆ రకంగా పంపిణీ చేయదలచుకుంటే రెండు మూడు రోజులు ముందుగా పంపిణీ చేస్తే ఎంతో అవసరం తీరుతుంది లేకపోతే ప్రయోజనం.

పండుగ పరిస్థితి అలుండగా కనీస వస్త్ర, రవ్వ, మైదా, గోధుమపిండి లభ్యమయ్యే పరిస్థితి కనిపించుటలేదు దీనివల్ల తీవ్ర పిండివంటలుగాని, కారపు పిండివంటలుగాని చేసుకొనే భాగ్యానికి విజయవాడ ప్రజలు నోచుకోలేదు

అక్టోబరు రెండవ వారానికి పంపిణీ చేయాల్సిన పంచదార కోటాను నిన్ననే పంపిణీ చేయటం జరిగింది. కోటాను సకాలంలో పంపిణీ చేయకుండా ఆలస్యం జరుగుతుండడం మూలంగా ప్రజలకు సక్రమంగా లభ్యం కావటంలేదు

ఖజాం దేహి

పండివంటలు తీపివే లేకపోయే. కనీసం మంచిరకపు బియ్యమైనా లభ్యమవుతాయా అంటే అదీ ఆశాభంగమైంది. మంచి బియ్యం దొరకకపోతే దురదృష్టమనుకోవచ్చు. కాని నాసిరకం బియ్యం కూడా విజయవాడలో అమ్మబడుతోందట.

గత 4, 5 రోజులుగా విజయవాడలోని బియ్యపు డిపోలోగాని, కో. ఆపరేటివ్ సెంట్రల్ స్టోర్సులోగాని బియ్యం దొరకక ప్రజలు నానా ఇబ్బందులు పాలవుతున్నారు ఎట్టిపరిస్థితి ఈ రకంగా ఉన్నప్పటికీ ఉన్న బియ్యాన్ని పిండివలచే పరిస్థితి కనిపించడం లేదు.

ప్రతిరోజు వేలాదిగా ప్రజలు డిపోల వద్దకు, కో. ఆపరేటివ్ సెంట్రల్ స్టోర్సువద్దకు వెళ్లి బియ్యానికై విజ్ఞప్తిచేసి అలిసిపోతున్నారు. వారి నమ్మకానికి నిరాశ చెంది గృహస్థులు గృహిణులే నాలుగు అక్షింతలు వేయుకోవడం పరిపాటి అయిపోయింది

1600 బస్తాల నిల్వ

ఆహార కార్పొరేషన్‌కు చెందిన బియ్యం 1600 బస్తాలు నిల్వ ఉన్నట్లు తెలియవచ్చింది. ఇవి మంచిరకపు బియ్యం అని కూడా విశ్వసనీయంగా తెలుస్తున్నది.

కనీసం వీటినైనా విడుదలచేస్తే వుంటే 4.5 రోజులుగా నెలకొన్న క్లిష్టపరిస్థితి తొలగిపోయి ఉండేది. వీటిని వండుకోవాలన్నా విడుదల చేస్తే దీపావళి పండుగకు ప్రజలు పస్తుండాల్సిన పరిస్థితి తప్పిపోతుంది.

అక్టోబరు చివరివారంలోపల విజయవాడ ప్రజలకు బియ్యానికై దాచుకున్న అవసరముంటుంది మంత్రివర్యులు శ్రీ పి. వి. రాజు గతంలో యిక్కడకు వచ్చినప్పుడు చెప్పివెళ్లారు కాని అన్నవాడు అన్నట్లుగా నిలబెట్టుకోవడం నిస్సందేహంగా అలవాటులేకపోవడంలో ఆగ్రహాలబారాన్ని అందుకున్న మంత్రి ఇదొక లెక్కా! అని ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు.

అమెరికా మత్స్య పరిశ్రమల పర్యటన

ముంగుహాను మత్స్య కేంద్రాలలో

మంగుహాను, అక్టోబరు 28

చేపల పెంపకత్తులు నిల్వ జేసే విధానాన్ని పరిశీలించుటకు ముగ్గురు మత్స్యరాజ ప్రతినిధులు అమెరికా నుండి నిన్న ఇక్కడకు వచ్చారు. మంగుహానులోని వివిధ మత్స్య కేంద్రాలను సందర్శించారు. వీరి వెంట మత్స్యశాఖ అధికారులుకూడా వున్నారు.

చేపల పెంపకత్తులు నిల్వచేసే అవకాశాలను వీరు పరిశీలించారు.

వారిని ఇక్కడి నేపల పెంపకత్తులు ఇక్కడి వాతావరణంలో ఒక సంవత్సరం నిల్వచేయుటకు అవకాశముందని తెలిపారు. ఎలాగ నిల్వచేస్తారు, రొయ్యలో కలిపి ప్రతి రోజు వాడుటకు వీలుగా వుంటుందని.

కమ్యూనిస్టు ఎం. ఎస్. పి. ల సహకారం

యు పి. లో విజయంపై మధురిమాయే

న్యూఢిల్లీ అక్టోబరు 27

ఉత్తరప్రదేశ్ ఐక్యసంఘటన ప్రభుత్వం కనీస కార్యక్రమాలు ఎంతవరకు అమలుపరుస్తూ పునరాలోచన చేసేనిమిత్తం కమ్యూనిస్టుపాలు ఎస్ ఎస్ పి. ఆ తరహా కలుసుకొని వచ్చినట్లు కనుగొనాలని, తద్వారా రాష్ట్రంలో పటిష్టవంతమైన వరిపాలన సాధ్యమౌతుందని ఎస్ ఎస్. పి. నాయకులు శ్రీ మధు లిమాయే విన్నవించారని చెప్పారు.

భారత కమ్యూనిస్టు నాయకులు శ్రీ భూపేష్ గుప్తాతో తాను నిన్ననే ఈ విషయం గురించి సంప్రదించానని అయన తెలిపారు.

సమిష్టి సహకారంతో స్థిరంగా నిలవటం మూలానే రాష్ట్రంలోని ప్రజలకు సాధిస్తగలగటం జరుగుతోందన్న అభిప్రాయాన్ని ఉభయ నాయకులు వ్యక్తీకరించారు.

తూర్పుతీరంలో 2 వ నౌకా కేంద్రం

త్వరలో ప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, అక్టోబరు 28

తూర్పుతీరంలో మరో రేవును అభివృద్ధి చేసే విషయమై ప్రభుత్వ నిర్ణయం త్వరలో వెలువడగలదని భావించబడుతున్నది.

ఈ విషయమై జరుపుతున్న పరిశీలనలు దాదాపు పూర్తి అయ్యాయని తెలుస్తున్నది

బైలదిల్లా ప్రాంతంలో విరివిగా లభ్యమయ్యే ముడిఇనుము ఎగుమతి దృష్ట్యా తూర్పుతీరంలో రెండవ రేవును అభివృద్ధి చేయవలసిన అవసరం ఏర్పడింది. విశాఖపట్నంరేవు ఎగుమతి శక్తి 60 లక్షల టన్నులకే పరిమితమైనందున కూడా దీని ఆవశ్యకత ఏర్పడింది

ముడిఇనుము వలన గత యేడాది రు. 58.64 కోట్ల విదేశ మారక ద్రవ్యం లభించింది. ఈ యేడాది ఏప్రిల్ వరకే రు. 27.06 కోట్లు లభించింది.

ప్రభుత్వం ఆమోదించిన ముడి ఇనుము ఎగుమతి కార్యక్రమం ప్రకారం తక్కువ వ్యవధిలో వచ్చే 2.5 కోట్ల టన్నుల ఎగుమతి జరగాలి

ప్రైవేటు రంగంద్వారా 153 లక్షల టన్నులు, ప్రభుత్వ రంగంద్వారా 95 లక్షల టన్నుల ఎగుమతి జరిగితేగాని ఈ లక్ష్యం పూర్తికాదు.

హర్యానాలో సచివాలయ సీమలో హిందీ

చండీగఢ్, అక్టోబరు 28

సచివాలయ స్థాయిలో కార్యకలాపాలలో హిందీని ప్రవేశపెట్టాలని హర్యానా ప్రభుత్వం నిర్ణయించింది.

హిందీని ప్రవేశపెట్టడం వలన కలిగే ప్రయోజనాలను గురించి పరిశీలించి నెల రోజుల్లో మంత్రివర్గానికి నివేదిక సమర్పించమని విద్యాశాఖ మంత్రి శ్రీ హరిద్వారీలాల్ జిల్లా కేంద్రాలలోని కార్యాలయాలనుపంపిస్తారు.

కేంద్ర ఆహారవిమానం

హర్యానా ముఖ్యమంత్రి విమర్శ

చండీగఢ్, అక్టోబరు 27

కేంద్ర ప్రభుత్వ ఆహార విమానం. ఆహార వాణిజ్యం నుండి వ్యాపారులను రాష్ట్ర ప్రయత్నాలను పూర్తిగా తొలగించివేసినదని, నేటి స్థానే ఆహార కార్పొరేషన్‌ను ప్రవేశపెట్టేదిగాను పేర్కొన్నదని హర్యానా ముఖ్యమంత్రి శ్రీ రావుబీరేంద్రసింగ్ విమర్శించారు.

"ఈ పరిస్థితిని మేము అంగీకరించం" అని శ్రీ సింగ్ నేడు ఎత్తిన గోష్ఠిలో చెప్పారు.

కేంద్ర ఆహారవిమానం ప్రభుత్వ ప్రయోజనాలను లేదా రాష్ట్రాలలోని వివిధ ప్రయోజనాలను ఏమాత్రం పట్టించుకోలేదు.

కేంద్ర ప్రభుత్వ 'పన్నిధి' పరిధిలోనే హర్యానా మార్కెట్‌లో ప్రవేశించేందుకు ఆహార కార్పొరేషన్‌ను తాను కోరిన రోజులు కూడా అయిపోయాయని చెప్పారు.

క్యూబా విప్లవ యోధుడు గవేరాకు శ్రద్ధాంజలి

మార్క్సిస్టుపార్టీ కేంద్ర కమిటీచే

కాలికట్, అక్టోబరు 28

ఇటీవల బొలీవియాలో హత్యచేయబడిన క్యూబా విప్లవయోధుడు ఎర్నెస్టో చెగువేరాకు నేడిక్కడ సమావేశమైన మార్క్సిస్టుపార్టీ కేంద్రకమిటీ సమావేశం తోటోలర్పించింది. ఈ సమావేశం ఆదుకోలాలు జరుగుతుంది

క్యూబా విప్లవయోధుని హత్యకు పూనుకున్న సామ్రాజ్యవాదులు వర్గ పరిత్యాగాలకు నిముక్తి పోరాటాలు తలపెట్టాయని ఐక్యపరిచేగా, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా లాటిన్ అమెరికా ప్రజలు మరింత దృఢ సంకల్పంతో పోరాడేటట్లు చేస్తుందని వారు తెలియజేశారు.

కేరళ విశ్వవిద్యాలయ పరీక్షల వాయిదా

తిరువనంతపురం, అక్టోబరు 27

కేరళ విశ్వవిద్యాలయంకు చెందిన పరీక్షలు రహస్యం బయటపడినందున పరీక్షలు రద్దు చేసినట్లు విశ్వవిద్యాలయం తెలియజేసింది.

విశ్వవిద్యాలయం ఉద్యోగుల యూనియన్ కార్యవర్గం సమావేశమై పరీక్షలు బయటపడిన విషయంపై న్యాయవిచారణ జరపాలని డిమాండ్ చేసింది. దీనికి వాస్తవలెవరో కఠినంగా శిక్షింపబడాలని తీర్మానించింది

మద్రాసులో తెనుడా హైకమిషనర్

మద్రాసు అక్టోబర్ 28

భారత్ లోని తెనుడా హైకమిషనర్ నేడు ఢిల్లీ నుండి ఇక్కడికి వచ్చారు. వచ్చిన వెంటనే నేటి సాయంత్రం జరుగబోయే తెనుడా ఫిలిం ప్రదర్శన ఉత్సవంలో పాల్గొంటారు.

సౌదీ అరేబియా నాకు ఈజిప్టు ఉపాధ్యక్షుని ప్రయాణం

కైరో, అక్టోబరు 29

సౌదీ అరేబియా రాజు ఫైసల్‌తో చర్చించుటకు ఈజిప్టు ఉపాధ్యక్షుడు మహమ్మద్ ఫౌజీ, ఉప్పునీటి హుస్సేన్ ఎల్‌షఫై నేటి ఉదయం బయలుదేరుతారు.

సోషలిస్టు కార్యక్రమం అమలులో వైఫల్యం

ప్రతిష్ఠకు కళంకం వచ్చిందని నందా ఒప్పుకోలు

జబల్‌పూర్, అక్టోబరు 28

పోలిటికల్ కార్యక్రమాన్ని అమలు జరపడంలో వైఫల్యం పొందడంవల్లనే కాంగ్రెస్ ప్రతిష్ఠ దెబ్బతిందని కేంద్ర హోం మం